గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి 16 సంచిక 312 * హైద్రాబాదు 28—11—1963 గురువారం * 4 పేజీలు 7 నయాపైసలు

101885

బారాని నూనె శుద్ధి కర్మాగారం

న్యూఢిల్లీ, నవంబరు 27

1964 ఫిబ్రవరి, ఏప్రిల్ మాసాల వరకు బారాని నూనెశుద్ధి కర్మాగార తొలిదశ పూర్తి అవుతుంది. అప్పటివరకు ఈ కర్మాగారం పాలీవా మిలియన్ టన్నుల ఇంధన నూనెల శుద్ధిచేసే శక్తిని సంపాదిస్తుంది.

1964 జులైవరకు ఈ కర్మాగార విస్తరణ రెండవదశ పూర్తి అయి మరో మిలియన్ టన్నుల నూనెశుద్ధిశక్తి ఏర్పడుతుంది. పెట్రోలియం మరియు కెమికల్స్ మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ ఈ సమాచారాన్ని నేడు లోకసభలో తెలిపారు.

కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి క్రమంగా తొలగింపు

రాజ్యాంగపు 370 ప్రకరణ తాత్కాలికమైనదని ప్రధాని ప్రకటన

జమ్మూ - కాశ్మీర్ భారత యూనియన్‌లో సంపూర్ణంగా లీనమైనది

న్యూఢిల్లీ, నవం 27

జమ్మూ - కాశ్మీరు రాష్ట్ర ప్రత్యేక ప్రతికి సంబంధించిన రాజ్యాంగపు 370 ప్రకరణం క్రమంగా ఎత్తివేయబడుతున్నదని రానున్న ఒకటి రెండు నెలలలో ఈ సందర్భంగా మరికొన్ని చర్యలు తీసుకోబడుతాయని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

లోకసభలో జమ్మూ-కాశ్మీర్ ప్రతిపత్తినిగూర్చి వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రధాని కేంద్రమే తనకు కానై ఈ సందర్భంగా ఎట్టి చర్యలు తీసుకోవడంలేదని కాశ్మీర్ ప్రభుత్వం [illegible] వస్తున్నారనిఅన్నారు.

భారత యూనియన్‌లో కాశ్మీరు పూర్తిగా అంతర్భాగమనడంలో ఎట్టి సందేహం లేదు. ఆ రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ప్రత్యేక అంశాలు కాశ్మీరు సంలీనానికి అడ్డంకులుగా ఉండబోవు అని శ్రీ నెహ్రూ అన్నారు. తొలుత హోం వ్యవహారాల స్టేట్ మంత్రి నవాజ్ నవీస్ ఈ అత్యయిక పరిస్థితి ముగిసిన తర్వాత జమ్మూ-కాశ్మీరునుండి పార్లమెంటుకు నేరుగా ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

ప్రకాశ్‌వీర్ శాస్త్రి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ రాజ్యాంగపు 370 ప్రకరణం తాత్కాలికపు ఏర్పాటు మాత్రమేనని అది శాశ్వతం కాదని దానిని క్రమంగా ఎత్తివేయడం జరుగుతున్నదని గడచిన కొన్ని సంవత్సరాలలో జమ్మూ-కాశ్మీరు రాష్ట్రంలో పెక్కుమార్పులు వచ్చి భారత యూనియన్‌తో కాశ్మీరు సంబంధాలు మరింత సన్నిహితమైనాయని కాశ్మీరు పూర్తిగా సంలీనమైన దనడంలో సందేహం లేదని చెప్పారు.

ఒక సభ్యుడు:- లేదు.

ప్రధాని:- కాశ్మీరు పూర్తిగా సంలీనమైనదని మళ్ళీ చెప్పుతున్నాను. కొన్ని ప్రత్యేకాంశాలు ఉంటే ఉండవచ్చు. అని లీనీకరణకు అడ్డురావు. కాశ్మీరులో కాశ్మీరు ప్రజలు మినహా ఇతర దేశస్తులు ఆస్తులను భూములను కొనుక్కోవడానికి వీలులేదని ఆ విధంగా అక్కడి ప్రజలకు రక్షణ లభిస్తున్నదని ప్రధాని నెహ్రూ తెలిపారు. లిటిక్ ప్రభుత్వ కాలంనుండి ఈ పద్ధతి అమలులో ఉన్నది. ఒక్క కాశ్మీరులోనే కాదు నేపాలోను అస్సాం రాష్ట్రంలోని కొండజిల్లాల ప్రాంతంలోను ఇట్టి నిర్బంధాలు అమలులో కలవు.

కాశ్మీరు రాష్ట్రంలో సర్దారెరియా పదవి పేరు మార్చబడనున్నందున అక్కడ గవర్నరు నామినేట్ చేయబడుతారా లేక ఎన్నుకోబడతారా? అని పి.ఆర్. చక్రవర్తి ప్రశ్నించాడు.

హోం మంత్రి నందా గవర్నర్ల నియామకపు నిబంధన జమ్మూ-కాశ్మీరు రాష్ట్రానికి గూడా వర్తిస్తుందన్నారు.

రాజ్యాంగపు 370 ప్రకరణ రద్దుగూర్చి జమ్మూ-కాశ్మీరు ప్రజల అభిప్రాయం తీసుకొనబడుతుందా అని పి. సి. బారువా ప్రశ్నించగా ప్రజాభిప్రాయానికి అక్కడి శాసనసభ ప్రాతినిధ్యం వహిస్తుందని దీన్ని గూర్చి రెఫరెండం తీసుకొనాల్సిన అవసరంలేదని ప్రధాని అన్నారు.

గోవాలో అభివృద్ధి పనులకై రు. 8 కోట్లు

పాంజిమ్, నవం 27

పోర్చుగీస్ ఆర్థిక సంవత్సరంలో గోవా పరిపాలన అభివృద్ధి కార్యక్రమాలపై గోవా కేంద్రపాలిత ప్రాంతంలో రు.8కోట్లు ఖర్చుచేస్తుంది. వర్తమాన సంవత్సరంలో ఈ ప్రాంతమందు అభివృద్ధి పనులకయి చేస్తున్న వ్యయము రు.8కోట్లే.

యోగ్యతనుబట్టి యిచ్చే ప్రభుత్వ విద్యాసౌకర్య వేతనాలు

అభ్యర్థుల ఎన్నికకు డిసెంబరు 16న పరీక్ష ఆరంభం

న్యూఢిల్లీ, నవం 27

1963-64 లో రెసిడెంషియల్ పాఠశాలలలో విద్యా పఠనకుగాను భారత ప్రభుత్వం యోగ్యతను బట్టి యిచ్చే విద్యాసౌకర్య వేతనాలను బహూకరించటానికి అభ్యర్థులను ఎన్నుకోటానికయి అఖిలభారత స్థాయిలో ద్వితీయదశా పరీక్ష డిసెంబరు 16సోమవారంనాడు దేశములో మొత్తం 16 కేంద్రాలలో ఆహమ్మదాబాదు, అలహాబాదు, బెంగుళూరు, భూపాల్, బొంబాయి, కలకత్తా, కటక్, ఢిల్లీ, ఎర్నాకులం, గౌహతి, హైదరాబాదు, జైపూర్, జమ్ము, జలంధర్, మద్రాసు, పాట్నా-పరీక్ష జరుగుతుంది.

ఇంతకుముందు జరిగిన ఆరంభపు పరీక్షలో అర్హతపొందిన అభ్యర్థులు, తమ రాష్ట్రాలలోని కన్వీనరు డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ విద్యాశాఖ డైరెక్టరుకు వ్రాసుకొని వివరాలు తెలుసుకోవచ్చును.

దీనికి సంబంధించిన దరఖాస్తులకు కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ సమాధానాలివ్వదు.

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ

నవంబరు 29 న అసెంబ్లీలోని కమిటీ రూమ్‌లో సమావేశ మౌతుంది.



ఈనెల 26 వ తేదీన సెక్రెటేరియెట్ ఆడిటోరియమ్‌లో ఏర్పాటు చేసిన ఆంధ్ర ప్రదేశ్ సర్వీసెస్ సెమినార్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

వరదల శాశ్వత నిరోధానికి చర్యలు

ఇప్పటివరకు 56పథకాలు అమలు జరిగాయని రెవెన్యూమంత్రి వివరణ

హైదరాబాద్, నవంబరు 27

రాష్ట్ర శాసనసభ నేటి మధ్యాహ్నము ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) భూమి శిస్తు మదింపుబిల్లు, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత)ం కౌలుదారీ వ్యవసాయ భూముల సవరణ బిల్లును తెలంగాణా ప్రాంతీయ కమిటీ నివేదించింది.

ఈ రెండు బిల్లుల రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రతిపాదించారు.

సహకార మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సమీకృత ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల బిల్లును ప్రతిపాదించారు. ఈ బిల్లును తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలించి శాసనసభకు నివేదించినది.

కోస్తా జిల్లాలకు వరదలవల్ల నష్టం

గత అక్టోబరులో వచ్చినవరదలవల్ల ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలకు కలిగిన నష్టాన్ని రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో తెలిపారు.

మూడవ ప్రణాళికలో రు. 15292 వేల ఖర్చుతో కూడుకున్న వరద నిరోధక పథకాలదశలవారీగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిందని 1963-64 సంవత్సరములో రు. 24 లక్షలు వరదల నిరోధానికయి ఖర్చుచేయబడుతున్నాయని ఇప్పటివరకుపూర్తిచేయబడిన స్కీములు 56 అని ఇంకా 146 స్కీములుపూర్తి చేయాలని తెలిపారు రెవెన్యూ మంత్రి.

రాష్ట్రంలో ఇటీవల వచ్చిన వరదలపై శాసన సభలో రెండు గంటలసేపు జరిగిన చర్చకు సమాధానమిస్తూ వరదల శాశ్వతంగా నిరోధించే కార్యక్రమాలకు కేంద్రంనుండి సహాయాన్ని రాబట్టే విషయం ముఖ్యమంత్రి చర్చిస్తున్నారని తెలిపారు శ్రీరామచంద్రారెడ్డి.

వరదల సమయంలో ఆయాజిల్లాల కలక్టర్లు సమర్థంగా పనిచేసి బాధితులకు సహాయపడిన తీరును రెవిన్యూ మంత్రి మెచ్చుకున్నారు. ఈవరదలవల్ల పంటలకు కలిగిన నష్టంఎంతో ఇంకా నిశ్చయముగా తెలియరాలేదన్నారు. వరద బాధితులకు వస్త్రాలు రియాయితీ పథకగ్రాసం రూపంలో ఈ సహాయ మివ్వబడినదన్నారు.

భూమిశిస్తు వ్యవసాయ ఋణాల వసూళ్ళను వాయిదా వేయడం శిస్తు రెమిషన్‌ను ఇవ్వడం గూర్చి ఇంకా కొన్ని జిల్లాల కలక్టర్లనుండి ప్రతిపాదనలు అందలేదని అందిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి తెలిపారు. మంత్రి జిల్లాల వారీగా తీసుకొన్న సహాయకార్యక్రమాలను కలిగిన నష్టాన్ని వివరంగా తెలిపారు.

అల్లాదుర్గంలో గోసంవర్ధన వారోత్సవం

జోగిపేట, నవంబరు 27

ఈమధ్య అల్లాదుర్గం పంచాయత్ సమితి గోసంవర్ధన వారోత్సవము భారీ ఎత్తున జరిపినది. ఆఖరిరోజు సేక్మాల్ ప్రాంతంలో పశువైద్యశిక్షణాలయమందు సమితి అధ్యక్షులు శ్రీ మొర్తాటి హనుమయ్య ఇచ్చారు. బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ యం. రామానుజాచారి, వెటర్నరీ అధికారి శ్రీ హనుమంతరావు పశువుల ప్రాముఖ్యత గురించి ఉపన్యసించారు. చుట్టుపట్ల గ్రామాలనుంచి పశువులు ప్రదర్శనములో ప్రదర్శించబడ్డాయి. డాక్టరు వెంకటరెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

రైల్వేల అదనపు ఖర్చు పద్దుకు ఆమోదం

న్యూఢిల్లీ, నవం 27

గంటసేపు చర్చించిన తర్వాత లోకసభ నేడు రైల్వేల 1961-62 సంవత్సరపు అదనపు ఖర్చు పద్దుల ఆమోదించింది. ఇవి మొత్తం రు 71848937 ఇందులో రు. 7.18 కోట్లు 1961-62 సంవత్సరపు రైల్వేల మిగులు నిధి నుండి వారుకొనబడినవి.

దుక్క ఇనుముకొరతను కొంతకాలం ఎదుర్కొనాలి

ఉక్కు సలహా సమితి సమావేశంలో శ్రీ సి. సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, నవం 27

దుక్క ఇనుము, ఉక్కు కొరతను ప్రజలు సర్దుకొనక తప్పదని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి సి. సుబ్రహ్మణ్యం అన్నారు.

ఉక్కు సలహా సమితి సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం ఈ కొరత వెంటనే నివారణ అయ్యే అవకాశంలేదని, వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ఉక్కు ప్లేట్లు రేకులకొరత 0.5 మిలియన్ టన్నులు ఉండగలదని మనకు సాలీనాగల ఉక్కు అవసరాలు 5.8 మిలియన్ టన్నులయితే ఉత్పత్తి 4.4 మిలియన్ టన్నులున్నదని 0.9 మిలియన్ టన్నుల దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు.

1964లో దుక్క ఇనుమును 1.5 లక్షలటన్నుల సోవియట్ యూనియన్ నుండి దిగుమతి చేసుకొనడానికి ప్రభుత్వ సంప్రదింపుల జరుపుతున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ఈ సమితి ఉక్కు పరిశ్రమను ఎదుర్కొంటున్న వివిధ సమస్యల చర్చిస్తుంది. ఉత్పత్తిదారుల స్థాయినుండి క్రిందివరకు కంట్రోల్‌ల విధించాలనే రాజ్ కమిటీ రిపోర్టును గూడా పరిశీలిస్తుంది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రయివేటు విభాగంలోని ప్రధాన ఉక్కు ఉత్పత్తిదారులకు ఈ రిపోర్టు నచ్చలేదు.

నాల్గవ ప్రణాళికలో రెండు ఉక్కు కర్మాగారాల ఏర్పరచడానికి సారధ్య సంఘం అంగీకరించినదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కర్మాగారాల స్థాపనకై రిపోర్టులు సిద్ధంచేయబడుతున్నాయి. ఇవి త్వరలో ప్రభుత్వానికి అందగలవు. నాల్గవ ప్రణాళికలో ఒక మిలియన్ టన్నుల ప్రత్యేకరకం ఉక్కు ఉత్పత్తికి సారధ్య సంఘం అంగీకరించింది.

1963 సంవత్సరపు తొలి తొమ్మిది మాసాలలో ఇనుము ఉత్పత్తి 5.1 మిలియన్‌లు జరిగింది. ఉక్కు ఉత్పత్తి 4.5 మిలియన్ టన్నులు జరిగింది.

కాంగ్రెస్ ప్రజాస్వామిక సోషలిజం

ప్రచారానికై లక్షమంది కార్యకర్తల దళం

కలకత్తా, నవం 27

ప్రజాస్వామిక సోషలిజాన్ని గూర్చి ప్రచారం చేయుటకు లక్షమంది క్రియాశీలి కార్యకర్తల కాంగ్రెస్ తయారు చేయాలని కాంగ్రెస్ నియమావళిని సవరించుటకు సిఫారసులుచేయ ఏర్పరచినట్టి ఉపసంఘం సూచించినది. ఎస్. కె. పాటిల్ కన్వీనరుగావేర్పరచబడిన ఈఉపసంఘం నేటితో రెండురోజుల సమావేశాన్ని ముగించింది.

కాంగ్రెస్ సన్నద్ధం చేయనున్న ప్రతిపక్ష క్రియాశీలి కార్యకర్త రెండు వేల ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన ప్లానులను కార్యక్రమాలను వివరించాలని వాని అమలుకై ప్రజల సహకారాన్ని రాబట్టాలని పాటిల్ పత్రికా ప్రతినిధులకు తెలిపారు. కాంగ్రెస్ యొక్క ప్రభుత్వ విభాగం మరియు కాంగ్రెస్ సంస్థమధ్య ఈ కార్యకర్తలు సంధాన కర్తలుగా పనిచేయగలరని గూడా శ్రీ పాటిల్ అన్నారు. కాంగ్రెస్ యొక్క ఈ రెండు విభాగాల మధ్య వ్యత్యాసం నిర్మూలి చబడుతుందని చెప్పారు.

ఈ ఉపసంఘం కాంగ్రెస్ నియమావళికయి సూచించు మార్పులు భువనేశ్వరులో వచ్చే జనవరిలో జరుగు కాంగ్రెస్ మహాసభలో పరిశీలింపబడుతవి ఈ ఉపసంఘంలో పాటిల్ కాకలాల్ బహద్దూర్ శాస్త్రి అతుల్యఘోష్ సి.బి.గుప్త, బిజుపట్నాయక్ ఉన్నారు.

పారిశ్రామిక వివాదం

హైదరాబాదు, నవం 27

నిజామాబాదులోని గిర్నాజ్ మల్ బీడీ ఫ్యాక్టరీ కార్మికులకు, యజమానులకు మధ్య తలయెత్తిన పారిశ్రామిక వివాదాన్ని తీర్చుకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి పంపించింది.

సదాశివపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సంతాపసభ

(గోలకొండ పత్రిక విలేఖరి)

సదాశివపేట, నవంబరు 27

1963 సంవత్సరము నవంబరు 23వ తేదీన సదాశివపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల భవనములో శ్రీ కె. నెహ్రూ మరియు భారత వైమానిక ఉన్నతాధికారులు ఆకస్మిక మరణమును పురస్కరించుకొని శ్రీ నీరేశంగారి అధ్యక్షతలో సంతాప సమావేశము జరుపబడినది. ఈ సందర్భమున శ్రీ పెద్దిరెడ్డి వారి జీవిత విశేషముల గురించి చెప్పారు. ఈ సభానంతరము ఈ దిగువ సంతాప తీర్మానమును ఏకగ్రీవముగా ఆమోదించిరి.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సదాశివపేటకువెడిన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులమైన మేము ప్రపంచాధినేత అమెరికాధ్యక్షులగు శ్రీ కెన్నెడీ మరియు భారత వైమానిక దళమునకు చెందిన అయిదుగురు ఉన్నతాధికారుల ఆకస్మికమరణమునకుగాఢ సంతాపమును వ్యక్తపరచుచూ వారి ఆత్మశాంతి చేకూర్చునట్లు భగవంతుని ప్రార్థించనైనది.

బెల్లం రవాణా కంట్రోలు ఉత్తర్వు

హైద్రాబాదు, నవం 27

బెల్లం రవాణా కంట్రోలుఉత్తర్వు క్రింద జారీచేయబడిన పర్మిటు ప్రకారం ఎగుమతి లేదా దిగుమతి చేయబడే బెల్లం, మళ్ళీ ఉత్తర్వులు చేయబడే వరకూ రైలుద్వారా మాత్రమే ఎగుమతి లేదా దిగుమతి చేయబడాలని భారత ప్రభుత్వం ఆదేశించింది.

బస్సు ప్రమాదంలో ఒకని మృతి

రాజ్‌కోట్, నవం 27

రోడ్డు రవాణా బస్సు ఒకటి బాబ్రా గ్రామంవద్ద తలకిందులు పడిపోవడంవల్ల పదేండ్లపిల్లవాడు మరణించాడు, నలుబదిమంది ప్రయాణీకులకు గాయాలు తగిలినవి.

ప్రాథమికోపాధ్యాయులకు శిక్షణ

న్యూఢిల్లీలో జాతీయ గోష్ఠి

న్యూఢిల్లీ, నవం 27

"ప్రాథమికోపాధ్యాయుల శిక్షణ" అనే విషయాన్ని గురించి కేంద్ర విద్యా సంస్థలో నిర్వహించబడనున్న తృతీయ జాతీయ గోష్ఠిని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖలో ప్రాథమిక విద్యా విషయాల సలహాదారు శ్రీ జె. పి. నాయక్ ప్రారంభించారు.

ప్రాథమికోపాధ్యాయుల శిక్షణ సంస్థలలో పాఠ్యక్రమాన్ని మెరుగుపరచేందుకు యీ గోష్ఠి కొన్ని సూచనలు చేస్తుంది. ఈ గోష్ఠి ఆరు రోజులపాటు సాగుతుంది.

ప్రాథమికోపాధ్యాయుల శిక్షణ సంస్థలలో పాఠ్యక్రమం వివిధ రాష్ట్రాలలో విభిన్న రీతులలో వుంది. దేశమంతటా ఈ శిక్షణ సంస్థల పాఠ్యాంశావళి ఒకేవిధంగా వుండేటట్లు చూడడానికి యీ గోష్ఠిలో పాల్గొనే ప్రవీణులు కొన్ని సిఫార్సులు చేస్తారు. ఒక నమూనా పాఠ్యాంశావళిని రూపొందించేందుకు యీ గోష్ఠిలో సూచనలు చేయబడతాయి.

విద్యుచ్ఛక్తి సరఫరా

హైద్రాబాదు, నవం 27

చిత్తూరులోని సహకార పారిశ్రామిక ఎస్టేటు - ప్రైవేటులిమిటెడ్ - లో 10 పారిశ్రామిక సంస్థలకు సుమారు రూ, 60,200 ల వ్యయంతో విద్యుచ్ఛక్తి -290 హెచ్.పి -ని సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజినీరు ఆమోదించారు.

ప్రభుత్వ ఉద్యోగుల తబాదిలా నిబంధనలు

హైదరాబాదు, నవం 27

ప్రభుత్వోద్యోగుల దబాదిలా గూర్చి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ దిగువ సాధారణ నిబంధనల జారీ చేసింది.

కనీసం మూడు సంవత్సరాల కాలం ఒకచోట పూర్తికానిది ఏ ప్రభుత్వ ఉద్యోగిని సాధారణంగా మరో చోటికి తబాదిలా చేయరాదు.

తబాదిలాలు సాధారణంగా పాఠశాలల శలవులాలంలో చేయాలి. యే కారణంవల్లనైనా పై రెండు నిబంధనల అనుసరించడానికి వీలు లేకపోతే అందుకు గల కారణాలపై ఉన్నతఅధికారికి తెలుపుతూ ప్రభుత్వ ఉద్యోగిని తబాదిలా చేయాలి.

తన తబాదిలాను తప్పించుకోవడానికి కాని లేక తగు కారణం లేకుండా కాని పెట్టుకునే శలవుదరఖాస్తులు తప్ప ఇతర శలవుదరఖాస్తులు సాధారణంగా ఆమోదించబడవలెను.

తబాదిలా చేసేప్పుడు ఆ ఉద్యోగి ఆరోగ్యం అతని పిల్లల విద్యా సౌకర్యాల గూర్చి ఆలోచించాలి.

దిగువకార్యాలయాలు కోరుఉద్యోగుల అదే స్థానంలో వీలైనంతవరకు ఉంచాలి కాని తబాదిలా చేయరాదు. ప్రభుత్వ ఉద్యోగి తబాదిలా చేయబడినప్పుడు 1) ట్రాన్స్‌ఫర్ ఉత్తర్వును, (2 అతని సర్వీస్‌బుక్ సెలవు వివరాలతో సరిచేయబడి, (3, సెక్యూరిటీ బాండు, (4) ఋణవేతనపుసర్టిఫికెటు, (5) భూమి ఆస్తి స్టేట్‌మెంటు అన్నీ సీల్డుకవరులో ఇవ్వాలి; అవి కొత్త ఆఫీసరుకు ఆ ఉద్యోగి అందచేస్తాడు.

నిజాంసాగర్ బస్ స్టాండులో జేబు దొంగతనం

[మా. వి.]

నిజాంసాగర్, నవం 27

ఈమధ్య నిజాంసాగర్ బస్సు స్టాండులో మహమ్మద్ ఖాసిం పాకెట్ కొట్టుబడగా శ్రీ డి. రాంచందర్ మరియు ముద్దాయి నారాయణరెడ్డిలు పట్టుకున్నారు. అట్టి వానిని పోలీసులకు అప్పచెప్పగా సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. స్వామివెల్ దర్యాప్తు చేసి కేసు రిజిస్టర్ చేసినారు. ఎల్లారెడ్డి కోర్టులో పోలీసు దాఖలు చేసిన ఛార్జిషీట్ ప్రకారము మహమ్మద్ ఖాసింకు మూడు నెలల శిక్ష విధించబడినదని తెల్సినది.

జాతీయ స్కాలర్ షిప్పుల పథకం

ఆంధ్రప్రదేశ్‌లో స్కాలర్ షిప్పులు పొందినవారి పేర్లు

న్యూఢిల్లీ, నవం 27

జాతీయ స్కాలర్ షిప్పుల పథకం క్రింద 1963-64లో స్కాలరు షిప్పు ఇచ్చేందుకుగాను ఆంధ్రప్రదేశ్‌లో 1963లో జరిగిన ప్రియూనివర్సిటీ, ప్రీ ప్రొఫెషనల్ పరీక్షా ఫలితాల ప్రాతిపదికపై భారతప్రభుత్వం యీ క్రింద పేర్కొన్న అభ్యర్థులను తాత్కాలికముగా నిర్ణయించినదని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ యీవారోక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

(శ్రీ) వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ప్రి) యూనివర్సిటీ).

1. (శ్రీ) వై. పద్మనాభరావు, 2. (శ్రీ) ఎన్.వి. రామమూర్తి, 3. (శ్రీ) డబ్ల్యు. గ్లోరిజాన్, 4. (శ్రీ) బి.నరసింహారావు చివరి ఇద్దరిలో ఎవరి తల్లిదండ్రుల ఆదాయం తక్కువగావుంటే వారికి యీ స్కాలరుషిప్పు యిస్తారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయము (ప్రి) యూనివర్సిటీ).

1. (శ్రీ) జాలసుబ్రహ్మణ్యం, రామచంద్రన్, 2. (శ్రీ) రావూరి నాగేశ్వరరావు, 3. (శ్రీ) జంధ్యాల వెంకట అవధానులు, 4 (శ్రీ) జేతంచర్ల నిజాంద్రరావు, 5. (శ్రీ) అమరవాది అనంతపద్మనాభ శాస్త్రి, 6. (శ్రీ) కొటికమ్ కోటేశ్వరరావు 7. (శ్రీ) యానక సూర్యప్రతాప్, 8. (శ్రీ) పుప్పులూరి వెంకట సుబ్బారావు, 9. (శ్రీ) బచిన అమరరావు, 10. (శ్రీ) వనగపాడు కృష్ణమూర్తి, 11. (శ్రీ) మన్నె భాను ప్రసాద్, 12. (శ్రీ) నల్లి కృపావరము, 13. (శ్రీ) వడ్లమూడి కృష్ణమోహన్ రావు, 14. (శ్రీ) బొడ్డపిడం బరం, 15. (శ్రీ) పుడల సూర్యప్రకాశం, 16. (శ్రీ) భగవతులసుందరరావు, 17. (శ్రీ) చెట్టూరిచెన్న కేశవరావు 18. (శ్రీ) చిలుకూరి రామశాస్త్రి, 19. (శ్రీ) నిడదుమూరి నాగేశ్వరరావు, 20. (శ్రీ) చేవకొమ్మ రామమోహన్ రావు, 21. (శ్రీ) చిగురుపతి వెంకట చలపతి రావు, 22 (శ్రీ) వారణాసి వెంకటరావు.

ఉస్మానియా విశ్వవిద్యాలయము: (ప్రియూనివర్సిటీ [విజ్ఞానశాస్త్ర విషయాలు].

1 (శ్రీ) మీర్ ఇఫ్తెకరుద్దీన్, 2. (శ్రీ) కె. కృష్ణమూర్తి, 3. (శ్రీ) కె. జనార్దన్. 4. (శ్రీ) యు. సత్యనారాయణ, 5. (శ్రీ) ఎం. చంద్రశేఖరం.

(ప్రి) యూనివర్సిటీ (భాష, ఇతిహాసాది విషయాలు).

1. (శ్రీ) కృష్ణమూర్తి, లలిత.

భారతీయ సైనిక కళాశాల

ప్రవేశించటానికి పరీక్ష

న్యూఢిల్లీ, నవం 27

డెహ్రాడూన్‌లోని రాష్ట్రీయ భారతీయ సైనిక కళాశాలలో అభ్యర్థులను ప్రవేశపెట్టుకోటానికి 1964 ఫిబ్రవరి 20, 21 తేదీలలో, దేశంలో వేర్వేరు కేంద్రాలలో ఒక పరీక్ష జరుగుతుందని రక్షణ మంత్రిత్వశాఖ 24 న ప్రకటన చేసింది ఆ ప్రకటనలో ఇంకా ఇలా వుంది. ఈ పరీక్షలో లిఖితపరీక్ష, "వైవా వోసి" మౌఖికపరీక్ష ఈ రెండూ ఉంటాయి. పరీక్షలలో అర్హత పొందిన వారు వైద్య పరీక్షకు హాజరు కావాలి. ఎన్నిక చేయబడిన సైనిక ఆనుపత్రులలో ఈ వైద్య పరీక్షజరుగుతుంది. వైద్యరీత్యా తగివున్న వారిని తుది ఎన్నికకు యోచిస్తారు. ఆఖరుకు ఎన్నిక చేయబడిన అభ్యర్థుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుపుతారు. ఆ అభ్యర్థులకు రాష్ట్రీయ భారతీయ సైనిక కళాశాల ప్రిన్సిపాల్ నుంచి వచ్చి చేరవలసిందంటూ పిలుపులు వస్తాయి.

అభ్యర్థుల తల్లిదండ్రులు లేదా గార్డియన్‌లు సామాన్యంగా నివసించే రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులకు 1964 జనవరి 15 లోగా చేరునట్లుగా దరఖాస్తులను నిర్ణీత ఫారాలపైన రెండు కాపీలలో పంపాలి. ఈ కళాశాలలో ప్రవేశింపగోరే అభ్యర్థి వయస్సు 11 సంవత్సరాలకు తక్కువగా వుండరాదు; 1964 జూలై 1వ తేదీకి అతని వయస్సు 12 సంవత్సరాలు వుండరాదు, వయస్సు నిబంధన ఖచ్చితముగా పరిశీలించరు.

ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలూ, నమూనా ప్రశ్నపత్రాలనూ, దరఖాస్తు ఫారాలనూ డెహ్రాడూన్‌లోని రాష్ట్రీయ భారత సైనిక కళాశాల ప్రిన్సిపాల్ నుంచీ, ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ - పొలిటికల్ - "బి" - డిపార్టుమెంటు, హైదరాబాద్ - 22 నుంచీ పొందవచ్చును.

జాన్సన్-మికోయాన్ చర్చలు

ఆమోదయోగ్యంగా తేలవచ్చు

వాషింగ్టన్, నవం 27

అమెరికాధ్యక్షుడు లిండన్ జాన్సన్ విప్లవోత్సవ ఉపప్రధాని అనస్టాస్ మికోయాన్‌తో చర్చలు జరిపాడు. అవతరం ఈ చర్చలు ఆమోదయోగ్యంగా ఉన్నట్లు ప్రస్తావించబడింది.

ఉభయదేశాలకు ప్రయోజనకరమైన అంశాలను ఇరువురూ చర్చించినట్లు మికోయాన్ అన్నాడు.

ప్రెసిడెంట్ జాన్సన్, నికితా క్రుశ్చేవ్‌ల శిఖరాగ్ర చర్చల అవశ్యకత ఏమైనా ఉన్నదా అన్న ప్రశ్నకు మికోయాన్ జవాబిస్తూ అటువంటి సమావేశపు ప్రయోజనాన్ని గురించి క్రుశ్చేవ్ నిచక్షణకువదలుతానన్నారు.

నేడు మికోయాన్ బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హోంతో చర్చలు జరుపుతాడు.

అఖిలభారత విద్యా సర్వీసు

లోకసభలో విద్యామంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవం 27

అఖిలభారత విద్యా సర్వీసును ఏర్పాటు చేయాలన్న కేంద్రతలంపును రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించే విషయంలో తాను కృషి చేయదలచినట్లు కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా లోకసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ ప్రకటించారు. శ్రీ చాగ్లా ప్రశ్నలకు జవాబు లివ్వడం ఈ వేళే తొలిసారి.

ఈ విషయమై ఇంకా కేంద్రప్రభుత్వము రాష్ట్రాలతో సమాలోచిస్తున్నదనీ రాష్ట్రాల అభిప్రాయాలు గైకొంటున్నదనీ కొన్ని రాష్ట్రాలు ఆమోదించగా కొన్ని రాష్ట్రాలు ఇంకా సందేహాలు వెల్లడిస్తున్నాయనీ శ్రీ చాగ్లా తెలిపారు. కొన్ని రాష్ట్రాలు అఖిలభారత విద్యాసర్వీసును ఏర్పాటు చేసేకన్న రాష్ట్ర విద్యాసర్వీసు ఏర్పరచుకోవాలన్న అభిప్రాయంలోఉన్నట్లు మరో అనుబంధ ప్రశ్నకాయన జవాబిచ్చారు.

కన్యాకుమారిఅగంపద్ద సముద్ర మధ్యంలోఉన్న వివేకానందుని గుట్ట మీద వివేకానందుని విగ్రహాన్ని ప్రతిష్ఠాపించే సమస్యపై మద్రాసు ప్రభుత్వానికి నిర్ణయాధికారంఉన్నదనీ మద్రాసుప్రభుత్వం నిర్ణయాన్ని గురించిగాని అందువల్ల ఏర్పడినఇబ్బందుల్ని గురించిగాని కేంద్రం జోక్యం తీసుకోదం మంచిదికాదనీకూడా విద్యామంత్రి శ్రీ చాగ్లా అన్నారు. వివేకానందుని విగ్రహ ప్రతిష్ఠకు మద్రాసు ప్రభుత్వం ఆమోదం తెలుపలేదు.

శోభకృత్ నామ సం॥ మార్గశీర్ష శు॥ ద్వాదశి సా 4-29 రేవతి ఉ 6-36 అశ్విని రా 3-59 రా వ 12-25 మొ: 1-51 వరకు (శాలివాహన శకము: 7-9-1885) 28-11-1968 గురు వారము

> "భక్తుడగు బ్రాహ్మణునకు వాగ్బ్రహ్మ మఖిలమును బియంబున నిచ్చు సజ్జనునిచేతి లోనియది బ్రహ్మలోకంబు దీని మీర తేర్పడగ నెన్నడును విని యెఱుంగ రెట్లు."
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

28 నవంబరు 1968

గురు వారము

ఆంధ్రప్రదేశ్ సైన్సెస్ అకాడమి

—(o)—

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో సాహిత్య అకాడమి, సంగీత నాటక అకాడమి లలిత కళ అకాడమిలకు తోడుగా మరొక అకాడమి అవతరించినది; రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్ర ప్రదేశ్ సైన్సెస్ అకాడమి స్థాపనను ప్రకటించినది. సాహిత్యము సంగీత నాటకాలు, లలిత కళలతో పాటుగా మన రాష్ట్రానికి ఒక సైన్సు అకాడమి ఉండడము యెంతో అవసరమని చాల రోజులనుండి భావించబడుచున్నది. ఈ అవసరము, లోటు ఆంధ్రప్రదేశ్ సైన్సు అకాడమి స్థాపనతో పూర్తి అయినదని చెప్పవచ్చును. రాష్ట్ర సాహిత్య అకాడమి, సంగీత నాటక అకాడమి, లలిత కళల అకాడమి వలెనే ఆంధ్రప్రదేశ్ సైన్సెస్ అకాడమి గూడ స్వతంత్రమైన సంస్థగా పనిచేయగలదు. రాష్ట్రములో శాస్త్రీయ, సాంకేతిక అభివృద్ధి ఆవశ్యకతను దృష్టి యందుంచుకొని ఆంధ్రప్రదేశ్ సైన్సెస్ అకాడమీ స్థాపనకు పూనుకొన్నందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని విశేషించి విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజుగారిని మేము హృదయ పూర్వకముగా అభినందించుచున్నాము. నూతనముగా యేర్పడిన ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడమీకి మా సుస్వాగతాన్ని తెలుపుచున్నాము.

ప్రారంభ దశలో ఆంధ్ర ప్రదేశ్ సైన్సెస్ అకాడమీలో యేబదిమంది సభ్యులుండగలరు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రి శ్రీ పి.వి.జి. రాజుగారు సైన్సు అకాడమీకి అధ్యక్షులుగా నుండగలరు. ఇది మిక్కిలి సంతృప్తికరమయిన, సంతోషకరమయిన సంగతి. రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి సైన్సు అకాడమీకి కోశాధికారిగా పనిచేయగలరు. రాష్ట్రములోని ఉస్మానియా, తిరుపతి, ఆంధ్రవిశ్వవిద్యాలయాల నుండి పరిశోధనా సంస్థలనుండి, పరిశోధనాగారాల నుండి, ఇతర డిపార్టుమెంటులనుండి యేబదిమంది సభ్యులను ఆంధ్రప్రదేశ్ సైన్సెస్ అకాడమీ సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వము నామినేట్ చేసినది. వీరిలో అంతర్జాతీయ ప్రఖ్యాతిప్రహించిన ఇంజనీయర్, కేంద్ర ప్రభుత్వ నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె.యల్. రావు గారు ఒకసభ్యులుగా నుండడము మరింత సమంజసముగా నున్నది. ఆంధ్రప్రదేశ్ సైన్సెస్ అకాడమీ యీ సంవత్సర కార్యకలాపాల కొరకు రాష్ట్ర ప్రభుత్వము యేబదివేల రూపాయలను కేటాయించినది. ముందు ముందు ఆంధ్రప్రదేశు సైన్సెస్ అకాడమీ కార్యకలాపాల కొరకు యింతకంటె యెక్కువ డబ్బును కేటాయించవలసి యుండగలదు.

రాష్ట్రములో శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రచలితము చేయడము శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధి కొరకు కృషి చేయడము ఆంధ్రప్రదేశ్ సైన్సెస్ అకాడమీ ఆశయాలని రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించినది. ఇవి రెండు చాల ముఖ్యమైన, ఉత్తమమైన ఆశయాలు. మన రాష్ట్రములో ప్రకృతి సంపద అపరిమితముగా నున్నది; భూగర్భము నుండి, నదులు, నగముల నుండి, అడవుల నుండి ప్రకృతి సంపదను కొల్లగొట్టి మన రాష్ట్రమును సుసంపన్నము చేయడానికి యెంతో శాస్త్రీయ విజ్ఞాన పరిశోధన జరుగవలసి యున్నది. మన ఆర్థికాభివృద్ధికి అత్యంత ఆవశ్యకమైన శాస్త్రీయ, సాంకేతిక పరిశోధనలను ఆంధ్రప్రదేశ్ సైన్సెస్ అకాడమీ చేపట్టగలగలదని మేము దృఢముగా విశ్వసించుచున్నాము. మనదేశములోని యితర సైన్సెస్ అకాడమీలతో, జాతీయ ప్రాతిపదిక మీద పనిచేయుచున్న శాస్త్రీయ విజ్ఞాన, సాంకేతిక సంస్థలతో మన సైన్సు అకాడమీ కలిసి పని చేయవలసి యుండును. దేశములోని అన్ని శాస్త్రీయ, పరిశోధనా సంస్థల మధ్య సమన్వయము చాల ముఖ్యమైనది. మరొక మారు ఆంధ్రప్రదేశ్ సైన్సెస్ అకాడమీకి స్వాగతాన్ని పలుకుచు, సైన్సు అకాడమీ సభ్యులకు అభినందనలను తెలుపుచున్నాము.

—....

దురాక్రమణ ప్రతిఘటనకు జరుగుతున్న సన్నాహాలు

ఎ. ఐ. ఆర్. శ్రోతలకై తరచుగా కార్యక్రమాలు ప్రసారం

విజయవాడ, నవం 29

ఆకాశవాణి హైదరాబాద్, విజయవాడ కేంద్రాల సంయుక్త సలహా సంఘం సమావేశం ఈమధ్య ఆకాశవాణి విజయవాడకేంద్రం కార్యాలయంలో జరిగింది. ఆకాశవాణి హైదరాబాదుకేంద్రం డైరెక్టరు, శ్రీ వి. కృష్ణమూర్తి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం డైరెక్టరు శ్రీ డి. కె. సేన్‌గుప్తా హాజరయ్యారు.

ఈ కేంద్రాలనుంచి యిదివరకు ప్రసారమైన కార్యక్రమాలను సమీక్షించిన అనంతరం, యిక ముందు ప్రసారమయ్యే కార్యక్రమాలపై చర్చ జరిగింది. కడప, విశాఖపట్టణములలో రెండుఅనుబంధ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతాల శ్రోతలు ఆకాశవాణి కార్యక్రమాలను చక్కగా వినగలుగుతున్నారని శ్రీ కృష్ణమూర్తి ఈ సంఘసభ్యులకు తెలియచేశారు. చైనా దురాక్రమణను ప్రతిఘటించేందుకు దేశంలో జరుగుతున్న సన్నాహాలను వివరించే కార్యక్రమాలను తరచుగా ప్రసారం చేయాలని సభ్యుల అభిప్రాయం.

"ది నేషన్ ప్రిపేర్స్" అనే శీర్షిక క్రింద ఆకాశవాణినుంచి ఇంగ్లీషులో ప్రసారమవుతున్న కార్యక్రమాలను యికపైన ప్రాంతీయ భాషలోకి అనువదించేసి ప్రసారం చేస్తారని యీ సంఘానికి తెలియచేశారు.

పురందరదాస జయంత్యుత్సవ సందర్భంగా ఆకాశవాణి జనవరినెలలో ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారము చేస్తుందనీ, తిరువయ్యూరులో జరిగే త్యాగరాజ ఆరాధనోత్సవసందర్భంగాకూడా సంగీత కచేరీలు ప్రసారమవుతాయని ఈ సంఘ సభ్యులకు తెలియచేశారు.

ఈ సమావేశానికి హాజరైన అనధికార సభ్యుల పేర్లివి. శ్రీమతి ఐ. సరస్వతీదేవి, శ్రీమతి డి. హేమలతాదేవి, ఆనందరావు, శ్రీ దంటు భాస్కరరావు శ్రీ వసిశ్ఠర్ విద్యాలంకార్ శ్రీ డి. కె. ఏల్కార్, శ్రీపవ్వూరు రామా- శ్రీ ఎమ్. వి. పాపన్నగుప్త.

పూంచ్ నదిపై టెలిగ్రాఫ్ తీగెలకు తగుల్కొని హెలికాప్టర్ కూలింది

లోకసభలో రక్షణమంత్రి శ్రీ చ్యవన్ విపులీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 27

ఐదుగురు భారత సైన్యాధిపతుల దుర్మరణానికి కారణమయిన హెలికాప్టర్ నవంబరు 22న పూంచ్ సమీపాన టెలిగ్రాఫ్ తీగెలకు కొట్టుకొని ఆ తర్వాత 400 గజాలు మాత్రమే పోయి పూంచ్ నదిలో కూలిపోయినట్లు ఈవేళ లోకసభలో ఒకప్రకటన చేస్తూ రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ తెలియజేశారు.

పూంచ్ విమాన ప్రమాద సంఘటనను గురించి ప్రభుత్వదృష్టి నాకర్షిస్తూ శ్రీ ఎస్. జి. రంగా, మరో పదిమంది కలిసి తెచ్చిన ప్రతిపాదనకు జవాబిస్తూ రక్షణమంత్రి శ్రీ చ్యవన్ పై సమాచారం తెలిపారు.

ఇంతమంది సీనియరు సైనికాధిపతులు ఒకే విమానంలో ప్రయాణం చేయరాదన్న నిబంధన హెలికాప్టరు ప్రయాణానికి వర్తించక పోయినప్పటికీ ఆ విషయం వారి దృష్టిలో లేకపోలేదనీ పూంచ్‌వద్ద రెండు హెలికాప్టర్లు ఉన్నాయనీ అవి రెండూ ఒకేసారి తనళ ప్రాంతానికి చేరజాలని పరిస్థితి ఉన్నందున వారు ఒకే హెలికాప్టరులో ప్రయాణంచేసి తొలి తనళ స్థావరంచేరి అక్కడినుండి రెండు హెలికాప్టర్లలో ప్రయాణం చేద్దామని అనుకొని బయలు దేరారనీ ఈలోగానే పూంచ్ నదికి అడ్డంగా వ్రేలాడుతూ ఉన్న టెలిగ్రాఫ్ తీగెలు ఈ హెలికాప్టరుకు కొట్టుకొని ప్రమాదం జరిగిందనీ శ్రీ చ్యవన్ విపులీకరించారు.

వెంటనే ఈ ప్రమాదాన్ని గురించి విచారించడానికి చీఫ్ ఆఫ్ ఏర్ స్టాఫ్ అధిపత్యాన ఒక కమిటీని ప్రభుత్వము వేసింది. యీ కమిటి నవంబరు 23న ప్రమాదస్థలానికి వెళ్ళింది. స్థానిక పరిశీలనలు పూర్తిచేసుకొని ఈ కమిటి 25న ఢిల్లీకి తిరిగి వచ్చింది. నివేదిక త్వరలోనే అందగలదని శ్రీ చ్యవన్ తెలిపారు.

హెలికాప్టరులో బైంబాంబువంటి లేమీ ఎవరూ ఉంచలేదని నిర్ధారణ చేసుకోవేందుకు జరిగిన భద్రతా సాంకేతిక పరిశీలనలను గురించి శ్రీ ఎస్. జి. రంగా ప్రశ్నించారు. పైగా దర్యాప్తు ఇంకా సాగుతుండగానే అన్ని వివరాలూ ప్రభుత్వానికి ఇంకా తెలియని పరిస్థితిలోనే ఎట్టి విధ్వంసకచర్యగాని జరిగి ఉండదని ప్రధాని ఎలా చెప్పగలిగారని కూడా శ్రీ రంగా ప్రశ్నించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ జవాబిస్తూ తాను విచారణ జరుగుతున్నదనీ ఈ విషయాలన్నీ విచారణకు వస్తాయనీ చెప్పానన్నారు. విధ్వంసకచర్య జరిగినట్లు సూచించే సాక్ష్యాధారాలేమీ ఇంతవరకూ రాలేదని చెప్పానని వివరించారు.

శ్రీ రంగా: ఇది బాధ్యతకల జవాబేనా? శ్రీ నెహ్రూ: మీరూ,సభవారూ నిర్ణయించాలి. శ్రీ హేంబారువా: విచారణకు ఈ ప్రకటన అతరాయం కాబోదా?

శ్రీ చ్యవన్ జవాబిస్తూ విమాన యానానికి చెందిన అన్ని జాగ్రత్తలూ గైకొన్నట్లు శ్రీ రంగా ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

పూంచ్ నదిమీద టెలిగ్రాఫ్ తీగెలు చాలాకాలముగా ఉంటున్నాయా కొన్ని దినాలుగా ఏర్పాటు అయ్యాయా అని శ్రీ జి. పి. స్వెల్ ప్రకటించగా కొంతకాలముగా అ తీగెలు ఉంటున్నాయని శ్రీ చ్యవన్ ప్రకటించారు.

ఇటువంటి ప్రమాదాలుమున్ముందు జరుగకుండా ఉండేందుకు అధునాతన ముగా ఆదేశాలు ఇవ్వవలసిన అవసరం ఉన్నదా అన్న ప్రశ్నకు శ్రీ చ్యవన్ జవాబిస్తూ ఆ విషయం పరిశీలించాలన్నారు. ప్రధానించారు తయారుచేసిన ఆ హెలికాప్టరు కొండప్రాంతాలలో ప్రయాణానికి చాలా అనువైనదని కూడా శ్రీ చ్యవన్ చెప్పారు.

బనిహాల్ కనుమవద్ద కూలిన మరో ఏర్‌ఫోర్స్ డకోటా విమానం ప్రమాదాన్ని గురించి కూడా శ్రీ చ్యవన్ ప్రకటనచేస్తూ అందులోని 8మంది చనిపోయారనీ నల్గురు వైమానికుల క్యాబిన్‌లో చనిపోయారనీ మిగిలిన ఆల్గురూ విమానభాగంలో చనిపోయారనీ తెలిపారు.

ఈ ప్రమాదాన్ని గురించి కూడా విచారణకు ఆదేశించబడింది. నిబంధనల ప్రకారం మృతుల కుటుంబాలకు సహాయం మంజూరు చేయబడగల విషయం పరిశీలిస్తామని కూడా శ్రీ చ్యవన్ అన్నారు. ఆ డకోటా విమానంకూడా ప్రయాణానికి అర్హమైనదేనని తగు జాగ్రత్తలన్నీ తీసుకున్న పిమ్మటనే జైలుదేరి వెళ్ళిందనీ శ్రీ చ్యవన్ మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

"మాజిక్ బాక్స్"

లండన్, నవం 27

మనిషి పనిచేయనవసరంలేకుండా దానంతట అదే వాతావరణస్థితిని తెలియజేసే పరికరమును బ్రిటిష్ వాతావరణశాఖ ఉద్యోగి డా॥ ఎన్ ఇ. రైడర్ రూపొందించినారు. ఖరీదు పౌ 6,000 లుంటుంది.

టెలిఫోన్ (కియోస్క్) గదివంటి దానిలో ఈ "మాజిక్ బాక్సు"ను అమర్చుతారు. గాలిఒత్తిడి శక్తినీ శీతోష్ణస్థితినీ, గాలివేగమూ, వీచేదిశలనూ, వర్షపాతము తదితర వివరములను 24 గంటలూ నమోదుచేసే పరికరములు మాజిక్ బాక్సుచుట్టూ ఉంటవి. టెలిఫోను పద్ధతిలో యీ వివరములను ఇతర ప్రాంతములకు తెలియచేయవచ్చు.

అక్రమంగా ప్రవేశించే పాకిస్తానీల సమస్య

త్వరలో కరాచీలో ఉభయ దేశాల అధికారుల సమావేశం

న్యూఢిల్లీ, నవం 27

త్రిపురా, అస్సాం, పశ్చిమ బెంగాలులోకి పాకిస్తానీలు అక్రమముగా ప్రవేశిస్తున్నసమస్యను పరిశీలించేందుకు ఇండియా-పాకిస్తాన్ అధికారులు త్వరలోనే సమావేశం కానున్నట్లు తెలుస్తున్నది. బహుశా ఈ అధికారుల సమావేశము కరాచీలో జరుగవచ్చుననుకుంటున్నారు. ఈ అధికారుల చర్చల పర్యవసానం మీదనే ముతుల స్థాయి సమాలోచనల ఏర్పాటు ఆధారపడి ఉండగలదని కూడా తెలుస్తున్నది.

మొత్తంమీద ఈ మూడు రాష్ట్రాల్లోనూ 10 లక్షల పాకిస్థాన్ అక్రమ ప్రవేశకులున్నారట. వీరిలో ఐదారు లక్షల మంది పశ్చిమ బెంగాల్ లోనే ఉన్నారట.

ప్రపంచంలో గోధుమ మిగులు నిల్వలతగ్గుదల

లండన్, నవం 27

ప్రపంచంలో మిగులు గోధుమ నిల్వలు ఈ సంవత్సరాంతానికి ఉండగలంత తక్కువ స్థాయిలో 1959నుండి ఎన్నడూ ఉండడము సంభవించలేదని అంతర్జాతీయ గోధుమ కౌన్సిల్ ఈవేళ ఒక నివేదికలో తెలిపింది.

నవంబరు 19 నుండి 26 వరకు లండన్‌లో అంతర్జాతీయ గోధుమ మండలి 88 వ వార్షిక సమావేశాలు జరిగాయి. ఈ మండలిలో 48 దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. 33 సభ్య దేశాలకు ప్రతినిధులు హాజరైనారు.

ఈ మండలి సభ్యదేశాలు నెరపిన వ్యాపారం 1962-63లో 89400000 టన్నుల గోధుమ అనీ ప్రపంచము మొత్తంమీద గోధుమ వ్యాపారము 43 మిలియన్ టన్నులనీ ఈనివేదికలో తెలుపబడింది.

వివియన్ బోస్ కమిషన్ నివేదిక ఫలితం

ఒక్క కేసుకూడా నమోదు కాలేదని శ్రీ భగత్

న్యూఢిల్లీ, నవంబరు 27

వివియన్‌బోస్ కమిషన్ నివేదిక ఫలితంగా ఒక్క కేసుకూడా నమోదు చేయబడలేదని ఈవేళ రాజ్యసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ ప్లానింగ్ మంత్రి శ్రీ వి. ఆర్. భగత్ ప్రకటించారు.

విచారణసంఘం నివేదిక ఆధారముగా అటార్నీ జనరల్, శ్రీ ఎ. వి. విశ్వనాథశాస్త్రి కావించిన సిఫార్సుల దృష్ట్యా ఇంకా దర్యాప్తు కొనసాగించవలసిన కేసుల విషయాల్ని కేంద్ర దర్యాప్తు సంఘం (స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిషుమెంటు) చేపట్టినట్లుకూడా ఆయన అన్నారు.

ఆకలి విముక్తి ఉద్యమ కార్యకర్త భారత పర్యటన

లండన్, నవంబరు 27

బ్రిటన్‌లో ఆకలినుంచి విముక్తి ఉద్యమము కార్యకర్తలలో ఒకరైన శ్రీ డొనాల్డు గ్రూమ్ డిసెంబరు 8 నుంచి రెండు నెలలు భారత దేశములో పర్యటించుతారు. ఈ ఉద్యమం ప్రకారం బ్రిటన్‌లోని పట్టణములలో గ్రామములనుంచి సహాయము లభించుతున్న భారతదేశములోని 500గ్రాములలో కొన్నింటిని చూస్తారు శ్రీ గ్రూమ్.

భారతదేశములో 11సంవత్సరాలు పని చేసినారు శ్రీ గ్రూమ్. 1940 నుంచి 1946వరకూ క్వేకర్ ఉద్యమంలోనూ 1956 నుంచి 1961 వరకూ భూదానోద్యమంలోనూ పనిచేసినారు.

లండన్‌లో శ్రీ గ్రూమ్ ఇట్లా చెప్పినారు: "స్వయం సమృద్ధిని సాధించడానికి ఉపయోగపడే కుటీర పరిశ్రమలను నెలకొల్పే సహాయము విదేశములనుంచి భారత దేశములోని 5,000 గ్రామములకు జరుగుతున్నది. ఇప్పుడు ఇందుకు ఒక్కొక్క గ్రామానికి సుమారు పౌ. 450 అవుతుంది. 500 గ్రామములకు సహాయపడుతున్నారు బ్రిటన్ లో. ఆకలినుంచి విముక్తి ఉద్యమమును బలపరుస్తున్నవారు. ఆంధ్రప్రదేశ్, మద్రాసు, ఒరిస్సా, మహారాష్ట్ర, బీహారు, ఉత్తర ప్రదేశ్ అస్సామ్‌లలో ఉన్నవి యీ గ్రామములు.

"ఇంతవరకూ ఆయా గ్రామములలో ఎంత అభ్యున్నతిని సాధించినదీ చూస్తాను నా పర్యటనలో. భారత దేశంలోని ఈ గ్రామముల సహాయమునకు ఇకముందు ఏమి చేయవలసినదీ పర్యటననుంచి తిరిగి వచ్చిన తరువాత చెప్పగలుగుతానుకొంటున్నాను. ఈ వ్యక్తిగత పరిచయములు చాలా ముఖ్యము. తాము విరాళముగా ఇచ్చిన డబ్బు భారతదేశంలో ఏ విధముగా ఖర్చవుతున్నదీ బ్రిటన్ లో విరాళములను ఇచ్చినవారు తెలుసుకొనగోరుతున్నారు. ఆయా గ్రామములను దత్తుకు తీసుకొన్న బ్రిటన్‌లోని నగరములూ, పట్టణములూ, సాంఘిక సంస్థలతో ఆయా గ్రామాలలోని ప్రజలకు ఇతోధిక సంబంధం కలిగి చేందుకు దోహదపడే సమాచారమును ఇండియాలో ఉండగా సేకరించవలెనను కొంటున్నాను.

"భారతదేశం కోసం పౌ1,17,000 లను విరాళముగా బ్రిటన్‌లోని ఆకలినుంచి విముక్తి ఉద్యమం సేకరించినది. విరాళముల సేకరణ 1965 వేళటితో పూర్తి అవుతుంది. ఇండియాలోని భూదానోద్యమంతో ఇంకా చాలా సంవత్సరాలు ఆకలి నుంచి విముక్తి ఉద్యమం కలసి పనిచేస్తుందనుకొంటాను."

పశ్చిమజర్మనీ సహాయ వినియోగానికి ఒప్పందం

ఉభయదేశాల ప్రతినిధుల సంతకాలు

న్యూఢిల్లీ, నవంబరు 27

పశ్చిమ జర్మనీనుండి భారతదేశానికి లభించే సహాయములో 40.06 కోట్ల మేరకు వినియోగించుకొనే దుకు అనువుగా ఒక ఒప్పందముమీద నిన్న సంతకాలు జరిగాయి.

ప్రపంచ బ్యాంకు ఇతర సహాయక రాజ్యాలమండలివారు భారత దేశ తృతీయ ప్రణాళికకై వాగ్దానము చేసిన 47.87 కోట్ల సహాయములో ఈ ఒప్పందపు ద్రవ్యము ఒక భాగము.

నౌకలు, కొన్ని వస్తువుల కొనుగోలుకు ఈ ద్రవ్యము వినియోగము కావాల్సి ఉంది. పశ్చిమ జర్మనీ రాయబారి జి ఎఫ్. డక్ విట్టు, భారతార్థిక మంత్రిత్వశాఖలో కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝాలు సంతకాలు చేశారు

ఈ సంతకాల సందర్భంగా పశ్చిమ జర్మనీ ఆర్థికమంత్రి వాల్టరుస్కేల్, కేంద్రార్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి హాజరైనారు.

ఐ. ఎల్. టి. డి. కంపెనీ వ్యవహారాలు

విచారణ సంఘాన్ని వేయాలని శ్రీ టి. నాగిరెడ్డి అభ్యర్థన

రాజమండ్రి, నవం 27

ఐ ఎల్. టి. డి. కంపెనీ వ్యవహారాలను విచారించడానికి ఒక ఆర్థిక సంఘాన్ని ప్రభుత్వ వేయాలని రాష్ట్రశాసన సభ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాల ఐ. ఎల్. టి. డి. కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఐ.ఎల్.టి.డి.న స్థవారుకి వేలకొద్దీ కుల్లి 700 గుమాస్తాల్ని తొలగించి చేయడానికి ఉద్దేశిస్తున్నారు.

ఇక్కడి నీలం వారి సత్రంలో జరిగిన ఈ సమావేశానికి ఉభయ గోదావరుల నుండి రాజాపు వెయ్యిమంది ప్రతినిధులు వచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఐ ఎల్.టి.డి. వర్కర్ల యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. కాలాజీ అధ్యక్షత వహించారు.

—.....

ఉప్పరి పల్లెలో లంబాడీ హత్య

[మా, ప్ర. వి.]

వనపర్తి, నవం 27

ఈ నెల 21వ తేదీనాడు రాత్రికి ఉప్పరిపల్లె (వనపర్తి తాలూకా) గ్రామంలో నలుగురు గొల్ల వాండ్లు కలిసి ఒక లంబాడీ వానిని హత్యచేసి ఉదంత మొకటి యిచటికి తెలియవచ్చింది

పై సంఘటన జరిగిన రోజురాత్రి వేళ నలుగురు గొర్రెల కాపరులు తమ గొర్రెలమందలు గ్రామసివారులోని ఒక పొలంలో ఆపుకొని యుండగా నలుగురు లంబాడీలు గొర్రెలను దొంగిలించు వుద్దేశంతో మందలను సమీపించారట ఖానిపై గొల్లలు కేకలు వేయగా వారు పారిపోయారు. కాని మరి కొద్ది సేపట్లోనే వారు తిరిగి మందలను దరిదేరగా గొల్లలు వారిపై దాడి జరిపారట, ఈ దాడిలో ఒక లంబాడీ మరణించినట్లు పోలీసులవల్ల వర్తమానము దింది.

గ్రామపంచాయతి బిల్లుకు శాసనసభ ఆమోదం

సవరణలను ఆమోదించినందుకు ప్రభుత్వానికి ప్రతిపక్ష నాయకుని అభినందన

హైదరాబాదు, నవంబరు 27

రాష్ట్ర ప్లానింగ్ పంచాయత్ రాజ్ శాఖల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ప్రతిపాదించిన 287 క్లాజుల గ్రామ పంచాయతి బిల్లును ప్రభుత్వము, ప్రతిపక్షాలవారూ తెచ్చిన అనేక సవరణలతోపాటుగా రాష్ట్ర శాసనసభ ఈవేళ ఆమోదించింది. ఈ బిలు ద్వారా రహస్య ఓటింగ్ పద్ధతి ఎన్నికలలో ఎన్నికైన సభ్యుల పదవీ కాలం 5 సంవత్సరాలుగా నిర్ణయింపబడింది.

ఇండ్లపైన, వృత్తులపైన, శకటాలపైన, నిర్దిష్ట ప్రయోజనాలకు సంబంధించిన వ్యవసాయ భూములపైన పన్నులు విధించే అధికారాలు పంచాయతులకు ఇవ్వబడ్డాయి. అక్కాయి పన్ను విధించడానికి, ఆస్తిమార్పిడి సందర్భంగా దస్తావేజు స్టాంపు డ్యూటీపైన భూమి సెస్సుపైన సర్‌ఛార్జి విధించడానికి కూడా పంచాయతులకు అధికారాలు లభించాయి.

సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారంలో పరిమిత పరిధిని నిర్ణయిస్తూ న్యాయపంచాయతుల ఏర్పాటు, సివిల్ దావాలను తగ్గించే లక్ష్యంతో రాజీ కోర్టుల ఏర్పాటు కూడా ఈ బిల్లు ద్వారా కల్పించబడ్డాయి.

ఈ గ్రామ పంచాయతుల బిల్లు తొలుత 1959లో కిందటిశాసనసభలో ప్రతిపాదించ బడింది. ఉభయ శాసన సభల సంయుక్త సెలెక్టు కమిటికి అప్పట్లో దాన్ని పరిశీలనకుపంపగా 1961 లో నివేదిక సమర్పించడింది. మార్చి 1962 లో వెనుకటి శాసన సభ ముగిసేనాటికి ఈ బిల్లు ప్రతిపాదింపబడనందున ఆ బిల్లు అప్పటికి మురిగి పోయినట్లయింది.

ఇప్పుడు కొన్ని మార్పులతో ఈ గ్రామ పంచాయతి బిల్లును క్రిందటేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. మళ్ళీబిల్లు సంయుక్త సెలెక్టు కమిటికి నివేదించబడింది. ఆ తర్వాతదాన్ని తెలంగాణా ప్రాంతీయ సభకు నివేదించారు. ఈ దశలన్నింటా ఈ బిల్లు అనేక మార్పులకు గురైంది.

తర్వాత ఈసారి శీతాకాల సమావేశంలో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి క్లాజువారీ పరిశీలన జరిగింది. ఈ పరిశీలన సందర్భంగాకూడా అనేక ప్రభుత్వ సవరణలు, ప్రతిపక్షాల సవరణలకు బిల్లుల

యోగ్యతనుబట్టి ఇచ్చే విద్యాసౌకర్యాలు

ప్రయివేటు సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల పిల్లలు 42 మందికి లభ్యం

న్యూఢిల్లీ, నవంబరు 27

ప్రయివేటు పాఠశాలలు, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల పిల్లలకు యోగ్యతనుబట్టి విద్యా సౌకర్య వేతనాలను యివ్వటానికి భారత ప్రభుత్వం యేర్పాటుచేసిన పథకం క్రింద ఆంధ్ర ప్రదేశ్ నుంచి తాత్కాలికంగా 42 మంది అభ్యర్థులను ఎన్నుకున్నారని భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ నిన్న పత్రికా ప్రకటన చేసింది. ఆ అభ్యర్థులు.

ఎస్. ఎస్. ఎల్. సి. (22 బహుమతులు).

1. శ్రీ వై. హర్షవర్ధనరావు, 2. శ్రీ బి. వెంకటేశ్వర్లు, 3. శ్రీ యస్. సుధాకర్. 4. శ్రీ ఆర్. శేషయ్య, 5. శ్రీ గోనెళ్ళ శ్రీ రామచంద్రమూర్తి, 6. శ్రీ మనిని రాజేంద్ర ప్రసాద్, 7. శ్రీ బి. శివరాములు, 8. శ్రీ బి. చంద్రశేఖరరావు, 9. శ్రీ వరిగొండ సుబ్రహ్మణ్యం, 10. కుమారి సొరనూరు జానకీబాయి, 11. శ్రీ జి. పూర్ణచంద్రరావు, 12. కుమారి కె. వెంకట సుబ్బలక్ష్మమ్మ, 13. శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యేశ్వరరావు, 14. శ్రీ ఎస్. రామేశ్వరరావు, 15. శ్రీ చిల్లర మురళీ సత్య గురునాథరావు, 16. శ్రీ రామ్‌పల్లి సుబ్రహ్మణ్యశర్మ, 17. శ్రీ డి. రామకృష్ణయ్య, 18. శ్రీ విష్ణువజ్జల శ్రీరామ మూర్తి, 19. శ్రీ పి. శ్రీనివాసరావు, 20. శ్రీ బి. లక్ష్మీ పిన్నిరసి. హారావు, 21. కుమారి జి. స్వరాజ్యలక్ష్మి, 22. కుమారి ఐ. ఎం. వి. వివేకవతి.

పి. యు. సి. (10 బహుమతులు)

1. ఆంధ్ర విశ్వ విద్యాలయం 4

1. శ్రీ బి. వేణుగోపాల్. 2. శ్రీ జి. ఎ. రాధాకృష్ణమూర్తి, 3. శ్రీ ఎస్. వరవాని, 4. శ్రీ ఎమ్. కృష్ణారావు.

2. శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం 3.

1. శ్రీ ఎస్. వి. రామమూర్తి, 2. శ్రీ పి. జఫరలీఖాన్, 3. శ్రీ కె. మురళీధర్.

3. ఉస్మానియా విశ్వ విద్యాలయం మూడు.

1. శ్రీ యమ్. ఎ. రహమాన్ ఖాన్, 2. శ్రీ కె. గోపాలకృష్ణ, 3. శ్రీ ఖలీద్ అబ్దుల్ హై.

హెచ్. యస్. సి. (మల్టీ పర్పస్ 12వతరగతి - 6 బహుమతులు)

1. శ్రీ టి. బాలగంగాధర తిలకు, 2. శ్రీ పార్థసారథి పోమ్, 3. కుమారి స్వర్ణలత, 4. శ్రీ కె. విశ్వనాథరావు, 5. శ్రీ బి. రమణకుమార్, 6. శ్రీ శ్రీనివాసరావు.

అమెరికా సహాయానికి భారత పెట్టుబడిదారుల ప్రాతికూల్యం

దురదృష్టకరమని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి వెల్లడి

కలకత్తా, నవం 27

భారత దేశంలో ప్రభుత్వ రంగమందు ఒక ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి అమెరికా ప్రభుత్వం సహాయం చేసేందుకు సంసిద్ధమైతే కొందరు భారత పెట్టుబడి దారులు వ్యతిరేకించడం దురదృష్ట కరమని మాజీ హోం మంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి పేర్కొన్నారు.

ఉత్తరకలకత్తా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన నిన్న సాయంత్రం జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ప్రస్తుతంలో దేశములో నిలున్నన్ని పరిశ్రమల్ని స్థాపించుకోడానికి ప్రయివేటు పెట్టుబడి లభించడం-లేదన్నారు. అందువల్ల పారిశ్రామిక రంగంలో ప్రభుత్వము ప్రవేశించడంవల్ల ప్రమాదమేమీ లేదని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వ ప్రయివేటు గంగాలమధ్య పోటీ ఏర్పడడం జరిగితే అదీ మంచిదే. దాని వల్ల వస్తువుల నాణ్యత కూడా పెరుగగలదు అని శ్రీ శాస్త్రి అన్నారు.

ఇండియా- హంగెరీ వాణిజ్య ఒప్పందం

ద్విగుణీకృతం చేసుకొనేందుకు ఒప్పందం

బుడాపెస్టు, నవంబరు 27

హంగెరీ- భారతదేశాల మధ్య వాణిజ్యాన్ని ద్విగుణీకృతం చేయడానికి ఉద్దేశించిన ఒక ఒప్పందంమీద నిన్న సంతకాలు జరిగినట్లు బుడాపెస్టు రేడియో ఒక వార్తను ప్రసారం చేసింది.

హంగెరీ రాజధానిలో ఉభయ దేశాల ప్రతినిధులు ఈ ఒడంబడికమీద సంతకాలు చేశారు. ఈఏడాది ఉన్న వాణిజ్యంకన్న వచ్చే యేడాది వాణిజ్యం రెట్టింపు కావడానికి ఇందులో ఏర్పాట్లు చేసుకున్నారు.

హెచ్. యస్. సి. (బహుమతులు) నాలుగు.

1. శ్రీ ఎమ్. కాండి జాకోబ్. 2. శ్రీ జి. హరికృష్ణన్, 3. శ్రీ అర్. కృష్ణకిషన్ 4. శ్రీ ఎన్. మధూకరరావు.

ఎన్నికచేయబడిన అభ్యర్థులు ఇతర లాంఛనాలను పూర్తి చేయటానికి డైరెక్టరు ఆఫ్ పబ్లికు ఇన్‌స్ట్రక్షన్స్ ఆంధ్రప్రదేశ్, హైద్రాబాద్ గానీ, లేదా హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖను గానీ కలుసుకోవాలని సలహా.

యంత్రాలతో విద్యాబోధన

పశ్చిమ జర్మనీలో ప్రయత్నాలు

కోలోజిని, నవం 27

పశ్చిమ జర్మనీ విద్యా నిపుణులు ఉపాధ్యాయులు, స్కూలు డైరెక్టర్లు ఈ మధ్యను ఇక్కడ సమావేశమై విద్యాబోధన సమస్యలనుచర్చించారు. యంత్రాల సహాయంతో విద్యాబోధనావకాశాలను గురించి సమగ్రంగా పరిశీలించారు. ఇందుకు సంబంధించిన కొత్త యంత్రాలను చూపారు. స్కూలు ఫ్యాక్టరీ, విద్యార్థులకు టెల్విజన్ సెట్లు ఎలక్ట్రానికు టీచర్లద్వారా విద్యాబోధన సాగడానికి కొన్ని సంవత్సరాల కిందట ప్రజా వ్యతిరేకత కనిపించిది. అయినా పశ్చిమజర్మనీలోని కొన్ని పాఠశాలలలో ఈకొత్తబోధనా పద్ధతిని పరీక్షపెట్టి చూడాలన్న నిర్ణయము ఈ సభలో జరిగింది.

ఉపాధ్యాయులు పాఠాలు చెప్పడంలో దాదాపు సభభాగం "చర్వితచర్వణ" చేయవలసివుంటుందని ఫ్రాంక్‌ఫర్టులోని అంతర్జాతీయ విద్యాబోధన పరిశోధక సంస్థకు చెందిన ఆచార్య షూలిజ్ చెప్పారు. ఉపాధ్యాయునికి అలసట కలిగిచే ఈ పనిని యంత్ర సహాయంతో నిర్వహింపజేసి, ఆయన హెచ్చు కాలాన్ని సృజనాత్మకమైన కార్యకలాపాలకు వినియోగించేటట్టు చేయవచ్చు: ఇందుకు ఈ ఆచార్యుడు ఉదాహరిస్తున్న లాభాలు ఇవి:-

(1) ఈ పద్ధతివల్ల విద్యార్థి తన చురుకుతనానికి తగ్గట్టుగా పాఠాలు నేర్చుకోవచ్చు. (2) విద్యార్థికి వ్యక్తిగతంగా సహాయపడవలసిన సందర్భాలను ఉపాధ్యాయుడు సులభముగా గ్రహించగలడు, 3) పాఠాలు చెప్పడంలో ఉపాధ్యాయునికి నిరంతరము చెప్పిందే చెప్పవలసిన బాధతప్పుతుంది. (4) అధ్యయనానికి, తరగతులలో శిక్షణ ఇవ్వడానికి ఉపాధ్యాయునికి హెచ్చు వ్యవధి చిక్కుతుంది.

హానోవరులోని భావల బోధనా సంస్థలో కూడా ఇలాంటి ఏర్పాటు జరిగింది. చేపు రిశార్డరు ద్వారా ఇంగ్లీషు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుడు గది మధ్యలో వున్నట్టి బల్లమీద కూర్చుండి తరగతి నడిపాడు. విద్యార్థులు వెంబరు వారిగా వున్న గాజు గదులలో కూర్చుని చెవులకు "ఇయర్ ఫోన్స్" పెట్టుకొని పాఠాలు విన్నారు. ఉపాధ్యాయుడు చెప్పిన వాక్యాన్ని విద్యార్థి తిరిగి ఉచ్చరించగా, అది చేపు మీదరికార్డు అవుతుంది. ఆ తర్వాత ఉపాధ్యాయుడు చెప్పినది, తాను పలికినది ఒకే దఫా చేపు నుంచి విద్యార్థి విని, తన తప్పు గ్రహిస్తాడు. తన శబ్ద ఉచ్చారణసరిగా లేనప్పుడు పదేపదే రికార్డరు మీద, సరిగా వాక్య ఉచ్చారణ వచ్చే వరకు ఆటేపును "ప్లే" చేస్తాడు. ఉపాధ్యాయుడు తనబల్ల వద్ద కూర్చుని విద్యార్థి నేర్చుకుంటున్న ధోరణిని గమనిస్తూ, అవసరమైతే మధ్యలో జోక్యం కలిగించుకొని, తగిన సలహాలు ఇస్తాడు. ప్రతిమాట, ప్రతివాక్యం "సరిగా" రాబట్టడానికి కనీసము 50 దఫాలు అయినా వల్లెవేయవలసి వుంటుందని అనుభవము మీద తెలుసుకున్నారు. మామూలు బోధనా పద్ధతిలో ఉపాధ్యాయునికి ఇది అసంభవం.

ఈ బోధనా పద్ధతిని జాగ్రత్తగా పథకంవేసిన తరగతులకు, అందులోను విదేశ భాషలు, గణితం, శాస్త్రాంశాల బోధనకు వినియోగించవచ్చునని లోలోజిని సభవారు నిర్ణయించారు. పశ్చిమ జర్మనీలో ఉపాధ్యాయుల కొరత హెచ్చు. కనుక అనేక తరగతులలో యంత్ర సహాయంతో విద్యాబోధనను కాదనడానికి అవకాశంలేదు. అయితే ఆధునికంగా అభివృద్ధి ఎంతగాజరిగినా కొత్త పద్ధతులు ఎన్నికనుగొన్నా ఉపాధ్యాయుల అవసరం అనేది ఇప్పట్లో తప్పదు.

మలేషియాపట్ల ఇండోనీషియా దృక్పథం

రష్యా అమెరికాల్లో జనరల్ నసూషన్ వివరణ

వాషింగ్‌టన్, నవం 27

మలేషియాలోగాని, ఆ పరిసర ప్రదేశాల్లోగాని ఇండోనీషియా ప్రభుత్వానికి చెందవలసిన భూభాగాలున్నట్లు ఇండోనీషియా ప్రభుత్వం క్లెయిం చేయడంలేదని ఇండోనీషియా రక్షణ మంత్రి జనరల్ అబ్దుల్ హారిస్ నసూషన్ నిన్న ఇక్కడ అన్నారు.

కెనెడీ అంత్యక్రియల్లో పాల్గొనడానికి ఇండోనీషియా ప్రభుత్వంతరఫున హాజరైన జనరల్ నసూషన్ అమెరికాలో వారందినాలుంటాడు. ఆ మెరికా పాలకయంత్రాంగంలోనిముఖ్యులకు మలేషియాపట్ల ఇండోనీషియా దృక్పథాన్ని ఆతడు ఈ సందర్భంగా వెల్లడిస్తున్నాడు.

జనరల్ నసూషన్ అమెరికావచ్చేముందు రష్యాలో పర్యటన జరిపాడు. ఆతడు కృశ్చేవ్‌నుకలిసికూడా ఇండోనీషియా దృక్పథాన్ని వివరించాడని తెలుస్తున్నది.

వెల్దుర్తి గ్రామం సమీపాన వీరన్న చెరువుకు శంకుస్థాపన

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిచే నిర్వహణ

[స్వ. వి]

కర్నూలు, నవంబరు 27

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చిన్న చిన్న ప్రాజెక్టులు చెరువులు మరమ్మతు చేయుటకు దాదాపు రూ. 4 కోట్లు ఖర్చు చేస్తున్నదని అందుకుగాను ప్రణాళికలో రూ. 15 కోట్లు కేటాయించబడినదనీ మొన్నకర్నూలుజిల్లా దోణాచలం తాలూకా వెల్దుర్తి గ్రామము దగ్గిర వీరన్న చెరువుకు శంకుస్థాపన చేస్తూ రాష్ట్ర నీటిపారుదల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తెలియ జేశారు.

వీరన్న చెరువు నిర్మాణానికి దాదాపు రూ 2 1/2 లక్షలు ఖర్చు కాగలదని 320 ఎకరాల భూమి సాగు కాగలదని అంచనా వేయబడింది.

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ డోన్ తాలూకాలో పంటలు వర్షాలపై ఆధారపడి ఉన్నవనీ ముఖ్యముగా ఈ తాలూకాలో చిన్న పరిశ్రమలద్వారా ప్రజలకు తోడ్పడాలనీ తెలిపారు.

తరువాత జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, కె. వెంకటశెట్టి (ఎం. ఎల్. సి. మాట్లాడినారు. దేవనబండలో మంచినీటి పథకం

రాష్ట్రవిద్యుచ్ఛక్తి నీటిపారుదల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి దేవనబండలో మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. శ్రీ కె.బి. నరసప్ప మాట్లాడుతూ పత్తికొండ తాలూకా కరువు ప్రాంతమని. ఈ తాలూకాలో మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టు నెలకొల్పాలనీ మాట్లాడినారు.

సమితి అధ్యక్షుడు శ్రీ వై. రామనరెడ్డి, రామకృష్ణారెడ్డి మాట్లాడినారు. బేతంచెర్ల పంచాయితీసమితి

గ్రామాభివృద్ధికి, సత్వర ఉత్తరువులకై పరిపాలన వికేంద్రీకరణ చేయబడిందని" మొన్న డోన్ తాలూకా బేతంచెర్ల పంచాయతీసమితిని ప్రారంభిస్తూ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి తెల్పారు.

ఈ సందర్భములో ఏర్పాటు చేసిన సభలో జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, శ్రీ కె. వెంకటశెట్టి, బి. పి. రేపారెడ్డి మాట్లాడినారు. శ్రీ బి. ఎస్. రామకృష్ణారెడ్డి స్వాగతం తెల్పారు.

సంతాప ప్రకటన

"అమెరికా అధ్యక్షుడు కెనెడీ ఒక హంతకుని తుపాకీగుండుకు బలియైన వార్త విస్మయము కలిగించినదని వారి కుటుంబానికి సానుభూతి ప్రకటిస్తూ కెనెడీకి ఆత్మశాంతి కావాలని రెండు నిమిషాలపాటు నిశ్శబ్దముగా దైవాన్ని ప్రార్థించుతూ కర్నూలు మునిసిపల్ కౌన్సిలు ఏకగ్రీవముగా తీర్మానించినది.

తరువాత భారత సైనిక దళాలకు చెందిన ఐదుగురు ఉన్నతాధికారులు గత శుక్రవారము సంభవించిన హెలికాప్టరు ప్రమాదములో దుర్మరణము చెందిన సమాచారము విని కౌన్సిలు తమ గాఢ సంతాపము తెలియజేస్తూ మరొక తీర్మానము చేశారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ మరణవార్త సభ్యులకు తెలిపి అధ్యక్షుడు సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించారు. తర్వాత కౌన్సిలు సమావేశాన్ని 30వ తేదీకి వాయిదా వేశారు.

సర్దార్ స్వర్ణసింగ్ కైరో చేరిక

ఐక్యఅరబ్ రిపబ్లిక్ వ్యవసాయ శాఖ స్వర్ణోత్సవాలకై

కైరో, నవం 27

ఐక్యఅరబ్ రిపబ్లిక్ వ్యవసాయ శాఖ స్వర్ణోత్సవాలను తిలకించడానికై గతరాత్రి భారత వ్యవసాయ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ఇక్కడికి వచ్చారు. ఈ స్వర్ణోత్సవాలు మూడు దినాలు సాగుతాయి.

ఐక్య అరబ్ రిపబ్లికు పప్లయిశాఖ మంత్రి డా॥ కమల్ రంజాన్టినో, భారతరాయబారి ఆజీజుహుస్సేన్‌లు స్వాగతమిచ్చారు.

సర్దార్ స్వర్ణసింగ్ ఈ ఆగమనము సందర్భంగా ప్రెసిడెంట్ నాసర్‌ను, ప్రధాని అలీసబ్రీనికలిసి చర్చిస్తారు.

కాశ్మీర్ నేషనల్ కాంగ్రెస్ కార్యకర్తల నిర్బంధం

శ్రీనగర్, నవం 27

జమ్మూ-కాశ్మీర్ నేషనల్ కాంగ్రెసుకు సంబంధించిన ఆర్గురు కార్యకర్తల్ని పోలీసులు నిన్న ఇక్కడ అరెస్టు చేశారు.

ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలను పేర్కొంటూ ముద్రించబడిన కొన్ని కరపత్రాలు పంచిపెడుతుండగా ఈ ఆరుగురినీ అరెస్టు చేశారు. ఆ కరపత్రాలపై ముద్రాపకుని పేరులేదు.

సైనికశకటం గుంటలో పడి సర్గురి మృతి

ఆల్మోరా, నవం 27

నిన్న సాయంత్రం ఒక సైనిక శకటము రోడ్డుపైనుండి దిగువ గుంటలోనికి దొర్లి పడిపోయిన ప్రమాదములో నల్గురు చనిపోయారు, 8 గురు గాయపడ్డారు.

క్షతగాత్రులు ఈ దుర్ఘటన జరిగింది. గాయపడిన వారిని సైనిటాల్ ఆసుపత్రికి కొంపోయారు. అందులో ఇద్దరి పరిస్థితి తీవ్రంగా ఉన్నదట.

రష్యాకు మిగులు గోధుమ అమ్మకం

వ్యతిరేకించే బిల్లుకు సెనేట్ నిరాకరణ

వాషింగ్టన్, నవం 27

రష్యాకు అమెరికా మిగులు గోధుమను అమ్మడం విషయమైన ఒప్పందానికి దెబ్బకొట్టే బిల్లునొకదాన్ని అమెరికా సెనేటు గతరాత్రి నిరాకరించింది.

ప్రెసిడెంటు జాన్సన్ నూతన పరిపాలనా యంత్రాంగానికి ఇది తొలి విజయంగా భావించబడుతున్నది.



హైదరాబాద్-ఎ

శుక్రవారం నవంబరు 29

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గం 7-30 టి.ఎన్. రాజరత్నం పిళ్ళై:నాదస్వరం 7-45 శెంగారి బాయ్, ఖయాల్ 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు: బృందగానము 8-30 పాఠాల సారిణి దేవి 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు జయవాడ నుండి రిలే), 12-10 మధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే,) 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైద్రాబాదు బి వలె 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 మరాటీ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 గాంధీ పథ్ (ఉర్దూ), 7-30 హైద్రాబాద్ బి వలె, 7-45 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్ నుండి రిలే) 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 సంత రావిదెట్టు నాటక రచన: శంకరమంచి సత్యం 9-45 శెంగారి బాయ్: ఖయాల్ 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన.

హైదరాబాద్-బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు (హైదరాబాదు మాత్రమే)

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వలె 12-10 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి 12-30 హైద్రాబాద్ ఎ వలె 2-00 వాతావరణ సూచన, వి. సరస్వతి, వీణ 2-30 ప్రసారసమాప్తి.

పనపర్తిలో ఉపాధ్యాయుల రిలీఫ్ డే

(గోలకొండ పత్రిక విలేఖరి)

పనపర్తి, నవం 27

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రోపాధ్యాయ సంఘం వనపర్తి సమితి ఆధ్వర్యమున ఉపాధ్యాయుల రిలీఫ్ డే (సహాయతా దినము) జరుపబడింది. ఈ సందర్భమున స్థానిక బహుళార్థ సాధకోన్నత పాఠశాలలో జరిగిన సమావేశానికి వనపర్తి ఉపాధ్యాయసమితి అధ్యక్షుడు శ్రీ యన్. ముసిలయ్య (బాలికోన్నత పాఠశాల వ్రతోపాధ్యాయుడు) అధ్యక్షత వహించారు.

వనపర్తి పంచాయత్ సమితి అధ్యక్షుడు శ్రీ యం. జగన్నాథరెడ్డి ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న సమస్యలను సానుభూతితో బరువరుస్తూ ఉపాధ్యాయునకు ఆర్థిక చిక్కులు లేకుండా చేయాలనీ ఇతర ఉద్యోగాలలో ప్రక్క ఆదాయముంటుందని పలువురు వాటికయి యత్నిస్తారుగాని ఉపాధ్యాయ వృత్తిని యెవరూ కాంక్షించరని ఉపాధ్యాయులకు యితరులకన్నా అధికవేతనాలు యిచ్చి సమర్థులను నియోగించుట ఉచితమని ఆయన చెప్పారు.

టౌన్ మున్సిపాల్టీ అధ్యక్షుడు డా॥ బాలకృష్ణ ఉపన్యసిస్తూ ఉపాధ్యాయులు ఆర్థికంగా వెనుకబడియుండుట వల్లే సమాజంలో గౌరవంలేదని ఉపాధ్యాయులు ప్రస్తుతంకోరుచున్న ఆర్థిక సహాయాలు చాలా స్వల్పమైనవని, వారి కోరికకన్నా రెట్టింపుసౌకర్యాలు కలిగించినా తక్కువేనని అన్నారు.

తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జయరాం మాట్లాడుచూ ఉపాధ్యాయుల కోరికలు సమంజసంగా వున్నాయని సమర్థించారు.

స్థానిక అడ్వొకేట్ శ్రీ కె. ముత్యాల్ రెడ్డి ప్రసంగిస్తూ ఆర్థిక యిబ్బందుల వల్ల ఉపాధ్యాయులు ఇతర శాఖ్రీడబ్బు సంపాదించుటకు మొదలు పెట్టారని ట్యూషనులు చెప్పుట మొదలయినవి పోవాలంటే ఉపాధ్యాయుల పరిస్థితిని మెరుగుపరచాలనీ చేతనాలు ఆకర్షవంతంగా వుంటే విజ్ఞులను విద్యారంగములోకి తేవచ్చని అప్పుడే విద్యార్థులు ఉత్తమపౌరులుగా తయారుకాగలరని అన్నారు.

అంతకుముందు పరిషత్తు సహాయ కార్యదర్శి పది అభ్యర్థనలతో కూడిన తీర్మానాన్ని సమావేశంలో ప్రవేశపెట్టగా అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

కార్యదర్శి శ్రీ జి. కృష్ణయ్య ఉపాధ్యాయ సమితి నివేదికవందజేశారు.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-2, గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి రూపకం (విజయవాడ నుండి రిలే, 7-45 హైద్రాబాద్ ఎ వలె, 9-15 భారత్- చైనాభూతం 9-25 విరామ సంగీతము, 9-30 హైద్రాబాదు ఎ వలె 9-45 వి. సరస్వతి: వీణ 10-30 హైద్రాబాదు ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ

(357.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: (హైద్రాబాద్ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము 7-30 ఎస్. వి. ఎస్. నారాయణన్ 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు, (హైద్రాబాద్, నుండిరిలే) 8-30 హైద్రాబాదు వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 మాధ్యమికపాఠశాలలకు 12-10 భారత దేశం-చైనాభూతం, 12-20 వాద్య సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి "నాటికి నేటికి" కూడా రూపకం 7-45 సంగీత కచేరి (మద్రాస్ నుండి రిలే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 భారత్-చైనాభూతం, 9-25 స్వరలహరి 9-30 నాటిక హైద్రాబాదు నుండి రిలే) 9-45 ఎస్. వి ఎస్, నారాయణన్ 10-30 ఆం-వా, 10-35 వాతావరణసూచన ప్రసార సమాప్తి, జనగణమన.

బర్మా విప్లవకారులు హతం

సైనికులతో సంఘర్షణలు

రంగూన్, నవం 27

బర్మాలోని కాచిన్ రాష్ట్రమందలి మిట్కియానా జిల్లాలో గత ఆదివారం నాడు ప్రభుత్వ దళాలమీద దాడిచేసిన కాచిన్ విప్లవ దళంతో పోరాడి బర్మా సైనికులు 30 మందిని చంపి వేశారు. ఈ కాచిన్ విప్లవ దళంలో 100మంది దాడి జరుపడానికి వచ్చారు.

సామా అనుచోట మరో సైనిక కేంద్రంపై దాడి సందర్భంగా అతకు పూర్వం మరో 22మంది విప్లవకారులు మరణించారు,

9 వ వారం

ఫిలిమ్స్ అండ్ టెలివిషన్ (62)

ఉస్తాదోంకే ఉస్తాద్

ప్యాలెస్- హైద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు

అశోక్ - నిజామాబాద్

-మూ. జిక్రల్ సిలిమ్స్ విడుదల.

నేడే ఆఖరు రోజు

ఎమ్. జి. ఎమ్స్ వారి:

బెస్టాన్

(టెక్నికలర్ ఫిలిమ్)

జీయా- మల్లేపల్లి

ఆటలు: 6-00, 10-00

రేపటినుండి ఆదివారం వరకు

ప్రతిరోజు ఉ॥ 11-30 గం.

సనమ్

నేటి రాత్రి

రూప్‌కళా పిక్చర్స్ సమర్పించు:

కణ్ కణ్‌మే భగ్‌వాన్

కా॥ అనిశాగుహ, మహిపాల్.

రాయల్ అలంకార్

హైద్రాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 | ఆటలు: 6-30, 9-30

-మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.

అంజలి = సికింద్రాబాద్ . . .
బసంత్ = హైదరాబాద్ . . .

ప్రతిరోజు 3 ఆటలు:

2-30, 6-15, 9-30.

7 వ సంయుక్త వారం

విక్రం ప్రొడక్షన్స్ (మద్రాస్)

ప్యార్ కియాతో డర్నాక్యా

కా॥ మమ్మికపూర్, బి. సరోజ

నిర్మాణం: మరియు దర్శకత్వం: బి. ఎస్. రంగా

సంగీతం: రవి పాటలు: షకీల్

నౌరంగ్- హైద్రాబాద్

శ్రీటాకీస్-బల్లారం.

ఆటలు: 3-15, 6-30, 9-30.

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

10 వ సంయుక్త వారం

విఠల్ ప్రొడక్షన్స్:

గురువును మించిన శిష్యుడు

నిర్మాత మరియు దర్శకుడు: బి. విఠలాచార్య.

కా॥ కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, రాజశ్రీ.

అశోక్ - హైద్రాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

3 వ వారం లక్ష్మి- వరంగల్. —పూర్ణ విడుదల.

ఇంక యథావిధిగా వర్షాలు కురియును!

ఔను! సహజంగా వర్షాకాలం క్రమంగా ఆరంభ మగును. కాని ఒక్కొక్క స్థలమందు సకాలంలో కావలసినప్పుడు వర్షముకురిస్తేనే వ్యవసాయానికి లాభకరం. కిర్లోస్కర్ ఎన్.డబ్లియు. 2 పంపు సహాయమున మీ అగత్యతామసారం నీటి సరవరాచేసి రూడిగా పంట వమృద్ధిని పొందండి. ఈ పంపు ఎక్కువ నీటిని నీల్చగలిగినప్పటికిన్ని విద్యుచ్ఛక్తిగాని లేక మానె గాని ఖర్చు తక్కువ యగును. కిర్లోస్కర్ ఎన్.డబ్లియు. 2 పంపు

సైజు: 3"x 2½"

హెచ్.పి. ఇంజన్ తోడించిగాని లేక బెల్టువల్ల నడపబడిగాని దీనిని వాడవచ్చును.

హెచ్.పి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి, జిల్లా: సాంగ్లి.

బ్రాంచి ఆఫీసు:- కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్

888/2 3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్- (ఆం. ప్ర.)

ఉచిత సేవలు

ఈ నవంబరు 15 నుండి డిసెంబరు 14 లోగా మా ద్వారా స్థలములు వగైరా అమ్మకం, కొనుగోలు మొదలైన వ్యవహారములు జరుపుకొను వారినుండి కమీషను ఏ మాత్రమూ తీసుకొనము అని ప్రకటించుటకు సంతోషిస్తున్నాము. ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్

హిమాయత్‌నగర్ పోస్టాఫీసు ఎదురుగా; లిబర్టీరోడ్, హైద్రాబాద్. | ఫోన్ - 85848 |

KIRON.

రెడ్‌క్రాస్ వ్యాసరచన పోటీ ఫలితాలు

హైదరాబాదు, నవం 27

భారత రెడ్‌క్రాస్ శతవార్షికోత్సవాల సందర్భంగా రాష్ట్ర సమాచార శాఖవారు వ్యాసరచన పోటీలను నవంబరు 18న నిర్వహించారు. అందులో గెలుపొందినవారు వీరు:

ఇంగ్లీషు: ప్రథమ-శ్రీఎక్. వర్షిణి చారి -వివేకవర్ధని సాయం కళాశాల-, ద్వితీయ- శ్రీబి.ఆర్.రెడ్డి దుర్గా ప్రసాద్-వివేకవర్ధని కాలేజి-,తృతీయ- శ్రీ ఎం.జి. శంకరనారాయణ-ఉస్మానియా వైద్యకళాశాల-

తెలుగు: ప్రథమ-కుమారి వి.కె.ఎస్. జయలక్ష్మి -చాదర్ఘాట్ బాలికల ఉన్నత పాఠశాల-, ద్వితీయ- కుమారి బి. గిరిజ -హైదర్‌గూడా బాలికల పాఠశాల-, తృతీయ-శ్రీబి.ఎస్.విద్యాధరరావు -చాదర్ఘాట్ హైస్కూలు.-

ఉర్దూ: ప్రథమ- షేక్ హుస్సేన్ -దారుష్షఫా హైస్కూలు-, ద్వితీయ- కుమారి వజీదాబేగం -చాదర్ఘాట్ బాలికల హైస్కూలు-, తృతీయ మహ్మద్ అహ్సాన్ జలీల్ -అన్వరుల్ లూం మల్టీపర్పస్ హైస్కూల్.-

ఆంధ్ర మెట్రిక్—పి. యు. సి.
పరీక్షలలో
అపజయము పొందిన

విద్యార్థులారా!

నిరుత్సాహపడకండి,
నిశ్చలమతులు!!

ఇదిగో!!! మీకు మరొక అపూర్వ తరుణావకాశము!!!!

ఇంత వరకు విద్యార్థి, విద్యార్థినుల ఆశీస్సులతో విద్యాదీపికతో, విద్యాంధకారమును నిర్మూలించుచు తెలుగు బాటను తొక్కుచు, పరాకాష్ఠనందు కొనుచున్న భాగ్యనగరాంతర్గతమైన ఏకైక విద్యా కల్పతరువు—

శ్రీనివాస కాలేజి
ఆఫ్
కాంపిటేషన్స్

సుల్తాన్‌బజార్ - బడిచావిడి - హైద్రాబాద్

ఇక ముందు మీకు సమర్పించు బోధనావకాశములు :-
ఆంధ్రమెట్రిక్ - పి. యు. సి - హెచ్. యస్. సి.
కోర్సులతో ప్రత్యేక శిక్షణ

1. గెలుపు లేనిచో రుసుము లేదు-
ఒక అసాధారణ, అసమాన అవకాశము.
2. [illegible] అయము పిమ్మట రుసుము-
-ఒక సబలైన సౌకర్యము.
3. [illegible] విమాత్ము, విశేష, విస్తృత విద్యాబోధనావకాశములు.
4. [illegible] విద్యార్థినులకై భోజన, వసతి సౌకర్యములు.
5. [illegible] ప్రత్యేక శిక్షణ.
6. [illegible] పద్ధతిపై బోధనావకాశము.
7. ఉద్యోగ పోటీ పరీక్షలలో ఫలితాంశ బోధన.

అల్లాడి నరసింహారావు
M. Com; F. I. C. A; F. S. I. S; F. S. A. A. (India)
(ప్రిన్సిపాల్)

రేపే సా॥ 2-45 గం॥ గొప్ప విడుదల

ప్రేక్షకులనూ అనుబంధాలనూ అదలించివేయగల సంప్రదాయ విశ్వాసాల ఫలితాలను చిత్రీకరించిన సామాజిక చిత్రం.

శ్రీ పద్మాలయా వారి:

మూఢనమ్మకాలు

—(తెలుగు)—

తా॥ బి. సరోజాదేవి, గణేశన్, ఎం. సరోజ, తంగవేలు.

దర్శకత్వం: బి. శ్రీనివాస్.
సంగీతం: శ్రీరాం

అశోక్ హైదరాబాద్
అజంతా సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు : 2-45, 6-15, 9-30 గం॥

—ఎస్. ఎస్. ఎ. పి. విడుదల.

శుక్ర, శని, ఆదివారములలో
ఉ॥ 11-00 గం. ప్రత్యేక ఆట:
శ్రీ ప్రొడక్షన్స్ వారి:
అభిమానం
తా: నాగేశ్వరరావు, సావిత్రి.
అశోక్ టాకీస్
హైదరాబాద్

నేడు మాత్రమే
ఉ॥ 10-30 మరియు సా॥ 2-15
శ్రీ ప్రొడక్షన్స్:
అభిమానం
తా: నాగేశ్వరరావు, సావిత్రి.
రాహత్ మహల్
ముషీరాబాద్, హైదరాబాద్.

నేటిరాత్రి నేటిరాత్రి
ఆర్. ఆర్. పిక్చర్స్:
మంచి-చెడూ

తా: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, నాగభూషణం, టి. ఆర్. రాజకుమారి, పద్మనాభం, పుష్పవల్లి, రమణమూర్తి, ఛాయాదేవి.

దర్శకత్వం: రామన్న.
సంగీతం: విశ్వనాథం, రామమూర్తి

ప్రభాత్-హైదరాబాద్
మనోహర్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 8-00, 6-15, 9-30.

మరియు మార్కండేయ-వరంగల్.
మోహన్-నిజామాబాద్.

—విజయ విడుదల.

చైనాలో ప్రాథమిక అవసరాలకే లోటు

తిండిలేకపోగా కట్టుగుడ్డకైనా నోచుకోని చైనీయుల దుస్థితి

చైనాలో లక్షలాది ప్రజలకు యీ శీతాకాలం చాలా భయంకరముగా ఉండక మానదు. చైనాలో ప్రతి ఉత్పత్తి విపరీతంగా తగ్గిపోయిందనీ, అందుచేత చైనా ప్రజలు వస్త్రాల రేషన్‌ను తగ్గించుకొనక తప్పదనీ, చైనాలో రైతులకు శీతాకాలపు దుస్తులు ఉండవనీ ఇక్కడకు అందుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

"ముందుకొకే అడుగు" కార్యక్రమం విఫలమైనప్పటినుంచీ చైనాలో ప్రతి కొరత యేర్పడింది. ఆదేశంలో రేషనింగ్ పథకం ప్రవేశపెట్టి అవధకం ప్రకారం ప్రజలకు ఒక్కొక్కరికి సరాసరిన 2 1/2చైనా అడుగులవస్త్రాన్ని [మూడు చైనా అడుగులు ఒక మీటరుకు సమానం] మంజూరు చేశారు ఈ వస్త్రం రెండుకుటాలలు, రెండుజతల సాక్స్‌కు సరిపోతుంది. ఒక కుటుంబంలో ఒకరికి సరిపడు దుస్తులు కొనాలంటేనూ లేదా ఒక జత బౌజర్లను కొనాలంటేనూ ఆ కుటుంబములోని వారందరి రేషన్సుకు కలుపుకుంటేగాని అవి వారికి సమకూడవు.

ప్రతి లేకపోవటంతో చైనాలో జవుళి మిల్లులు చాలావాటిని మూసేశారు. ఆదేశంలో ప్రతి కొరత ఎంత అధికంగా ఉందో ఈ విషయం విదితం చేస్తుంది. చైనాలో కాంటన్ నగరంలోని నెం. 2 జవుళిమిల్లును మూయాల్సి వచ్చింది. షాంగ్ హై నగరంలోని నెం. 21 జవుళి మిల్లులో కార్మికులను 7000 నుంచి 3500లకు తగ్గించవలసి వచ్చింది.

రాష్ట్రమండలి శాలూకు ప్రతి వ్యవహారాల ద్వితీయ జాతీయ సమావేశం ఇటీవల పెకింగ్‌లో జరిగింది ఈయేడాది ప్రతిపంట విషయములో ప్రజలు ఎంతగా నిరుత్సాహం పొందుతున్నదీ ఆసమావేశం విశదం చేసింది. అంతకుముందు తొమ్మిది నెలలక్రిందట జరిగిన సమావేశంకన్న ఈ సమావేశం చాలా పెద్దది.ఈసమావేశంలో ప్రధాన మంత్రి చౌ-ఎన్-లాయ్ స్వయముగా ప్రసంగించారు.

పంటకాలంలో రైతులు ప్రతిస్టాకులను అధికారులకు అందివ్వటానికి ఇష్టపడనందువల్ల ఆ దేశంలో ప్రతి కొరత అధికం అయింది. అందుచేత చైనా ప్రభుత్వం ప్రతి కొనుగోలుయంత్రాంగాన్ని పటిష్ఠంచేసి, ప్రతిని అధికంగా ఖరీదు చేయనారంభించింది, సిన్జే, సెంగ్, టాంగో నవ్యాంగ్ ప్రత్యేక జిల్లాలోని ప్రతిపండే ప్రాంతాలు, హోనాన్ ఆగ్నేయ ప్రాంతం, ఇతర ప్రాంతాలలోని రైతులు ప్రతిపంటను ప్రభుత్వ అధికారులకు స్వాధీనం చేయకుండా దాచిపెట్టుతున్నారని ఆ ప్రాంతాలనుంచి అందుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఈ యేడు పండిన ప్రతిపంటను రైతులు ప్రభుత్వానికి స్వాధీనం చేయకుండా దాచిపెట్టటం అరికట్టడానికి చైనా అధికారులు సర్వవిధాల ప్రయత్నిస్తున్నారు. ప్రతిస్టాకులను రైతులు ప్రభుత్వానికి స్వాధీన పరిచేట్లు చేయటానికని ప్రతిజిల్లాకూ, కమ్యూన్‌కు కౌంటీకీ పార్టీ పనివారిని పంపారు.

పార్టీ కార్యకర్తలు రైతులు ప్రభుత్వ ఆజ్ఞలను ధిక్కరించి వాటిని లెక్క జేయకుండా ప్రవర్తిస్తున్నారని చైనా అధికార ప్రకటనలో ఉంది.

చైనా ఆర్థిక వ్యవస్థలో ప్రతి ప్రాముఖ్యం కొద్దిగా పెరిగింది. ప్రతి వలన ప్రజలకు వస్త్రాలు, తిండి లభిస్తుంది. ఎందుకంటే, చైనాలో ప్రజలు ఉపయోగించే మొత్తం శాకతైలంలో పదివంతులకు పైగా ఈ ప్రతి గింజల నూనె ఉంటుంది.

ప్రస్తుతం యేర్పడిన ఈక్లిష్ట పరిస్థితి నుంచి బయటపడటానికని చైనా ప్రభుత్వము తనకున్న కొద్దిపాటి రొక్కపు నిల్వలను స్వేచ్ఛగా వినియోగించి, విదేశాలనుంచి ప్రతిని కొంటున్నది. ఆఫ్రికా దేశాలనుంచీ లాటిన్ అమెరికా దేశాలనుంచీ, చైనాకు ప్రతి దిగుమతులు ఇటీవలి కాలములో పెరిగాయి.

చైనాలో జనాభా విపరీతముగా పెరుగుతున్నదన్న విషయం తెలిసిందే అటువంటి సందర్భంలో ఈ విధముగా విదేశాలనుంచి ప్రతిని దిగుమతి చేసుకోటం మూలంగా ఆదేశంలో ఈ ప్రతి కొరత సమస్యను పరిష్కరించ వీలౌతుందా అన్నది అనుమానాస్పదమైన విషయం. జర్మనీలో నాజీ ప్రభుత్వములో ప్రఖ్యాతి వహించి గోరింగు ఆ ప్రజలకు ఆహారంకన్న ఆయుధాలే ముఖ్యమనీ అందుచేత ఆ ఆయుధాలనే ముందుగా అందిస్తాననీ బాగ్దాదు చేరట. అదేవిధంగా చైనా ప్రధానమంత్రి చౌ ఎన్ లాయ్ గూడా చైనా ప్రజలకు బౌజర్లకన్న బాంబులే ముఖ్యమనీ అందువలన బాంబులనే వారికి ముందుగా అందిస్తాననీ ఇప్పుడు చెప్పవచ్చు.

-[రంజన్ రే]

అణ్ణామలై యూనివర్సిటీలో అమెరికన్ సంస్కృతి సప్తాహం

డాక్టర్ సి.పి. రామస్వామి అయ్యర్‌చే ప్రారంభోత్సవం

చిదంబరం, నవం 27

మానవుని మనుగడకు సంబంధించిన సమస్యలు అంతర్జాతీయ సహకారము, స్నేహ, సహనభావాలవల్లనే పరిష్కారము కాగలవని అణ్ణామలై విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలరు డాక్టరు సి. పి. రామస్వామిఅయ్యర్ యిటీవల ఇక్కడ ఉద్ఘాటించారు.

అణ్ణామలైవిశ్వవిద్యాలయంలోని శ్రీనివాసశాస్త్రి హాలులో అమెరికా సాంస్కృతిక సప్తాహాన్ని ప్రారంభిస్తూ డాక్టరు రామస్వామిఅయ్యర్ ఈ మాటలు చెప్పారు. మద్రాసులోని అమెరికా సమాచార కార్యాలయము ఈ సప్తాహాన్ని నిర్వహిస్తున్నది. మద్రాసులోని అమెరికన్ కాన్సల్ జనరల్ డాక్టరు ఆల్బర్ట్ ఫ్రాంక్లిన్ అధ్యక్షత వహించారు.

అమెరికావారి అతిథి మర్యాద, స్నేహశీలాలను డాక్టరు రామస్వామి అయ్యరు మెచ్చుకొన్నారు. అమెరికా శాస్త్రవిజయాలవల్ల ఇండియా, భారత అధ్యాత్మిక విలువల వల్ల అమెరికా ప్రయోజనం పొందగలవన్నారాయన.

సంస్కృతి విజ్ఞానశాస్త్రఫౌండేషన్‌లో నిలబడగలజాలదనే వాదంతో ఈయన ఏకీభవించలేదు. ఉత్తమ శాస్త్రవిజ్ఞానాన్ని అన్వేషించి దాన్ని సక్రమ పంథాలో వినియోగించటమే వివేక సంతమైన కార్యం. మానవునిధ్యేయం కేవలం అధికారాపేక్షలకు కాదు. జీవితంలో ముఖ్యలక్ష్యాలను సంస్కృతి పూరిస్తుంది. మనిషికి మానవత్వము ముఖ్యావసరం. మానవత్వం, శాస్త్రవిజ్ఞానం రెండూ కలిసి సంస్కృతి అవుతుంది, అన్నారు డాక్టరురామస్వామి అయ్యర్.

తాను తొమ్మిది మాసాలు అమెరికాలోఉండి భారతీయ తత్వశాస్త్రం ఆర్థికశాస్త్రం, హిందూ ధర్మశాస్త్రం, పలు అమెరికన్ విశ్వవిద్యాలయాలలో బోధించిన సంగతి ప్రస్తావించి డాక్టరు రామస్వామి అయ్యర్, అమెరికా భౌతికతత్త్వంమీద ఆధారపడిన దేశం అనటం ఆ దేశాన్ని పూర్తిగా తప్పుగా అర్థంచేసుకోవటమే అవుతుంది. అన్నారు. అమెరికన్లలో డబ్బు సంపాదించాలనేకోర్కె ప్రబలముగా ఉన్నమాట నిజమే. అయితే ఆ డబ్బును సత్కార్యాలకు వినియోగించే కోరికవారిలో ప్రబలముకా ఉన్నమాటకూడా నిజం అన్నారు.

యూనివర్సిటీ లైబ్రరీ హాలులో అంతకుముందు అమెరికన్ పుస్తక ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ డాక్టరు రామస్వామి అయ్యర్, ఈ "అద్భుతమైన" ప్రదర్శనంలోఉన్న, అన్ని అంశాలకు సంబంధించిన పుస్తకాలు తమకెతో నచ్చినవన్నారు. ప్రాథమిక, సెకండరీ విద్యా బోధనకు సంబంధించిన అమెరికన్ పద్ధతులను భారతీయులకు పరిచయం చేయటానికి ఇవి బాగా తోడ్పడగలవన్నారాయన. ఈపాఠ్య గ్రంథాల ప్రదర్శనంలో హైస్కూల్ విద్యార్థుల ఉపయోగార్థం ఫిజిక్సు, కెమిస్ట్రీ, గణితంలో తయారు చేసిన సుమారు 1000పాఠ్యపుస్తకాలున్నవి.

డాక్టరు ఫ్రాంక్లిన్ తన ఉపన్యాసములో, మానవజాతి మనుగడకువిద్య, ముఖ్యంగా ఉన్నత విద్య-అవసరమనీ అది అందరికీ అందుబాటులో ఉండాలనీ అన్నారు. ఉన్నత విద్య ప్రభుత్వోద్యోగుల పవిత్రవర్గపుసొత్తు, అనుకొనే రోజులు గతించినవి. "సాంతకాళ్ళమీద నిలబడి జీవించటం నేర్చుకోవాలనే అద్భుత సాహస కార్యాన్ని" నేడు మానవజాతి ఎదుర్కొంటున్నది,అన్నారాయన.

ఒకదేశం సాధించిన అభివృద్ధి ఫలితాలను అందరికీ పంచిపెట్టవలసినరోజులివి. విజయాలు శీఘ్రగతిని సాధించబడుతున్నవి. కళాశాలలనుంచీ, విశ్వవిద్యాలయాలనుంచీ డిగ్రీలు పుచ్చుకొని విద్యార్థులు కుప్పతెప్పలుగా బయటికి వస్తున్నారుఅన్నారుడాక్టరు ఫ్రాంక్లిన్.

తరువాత డాక్టర్ ఫ్రాంక్లిన్‌అమెరికన్ సాహిత్యం, కావ్యాలు, అమెరికాలో పాఠ్య పుస్తకాలుగా నిర్ణయించబడిన భారతీయ గ్రంథాలు-మొత్తం 150 పుస్తకాలను డాక్టర్ రామస్వామి అయ్యర్‌కి బహూకరించారు

ఈ ప్రారంభోత్సవం ఆఖరున రాష్ట్రపతి రాధాకృష్ణన్ అమెరికా పర్యటన చిత్రం "ఒక తత్వవేత్త యాత్ర"(ఏ ఫిలాసఫర్స్ జర్నీ)-అమెరికాలో డాక్టర్ రాధాకృష్ణన్ టెలివిజన్ గోష్ఠి చలన చిత్రాన్ని ప్రదర్శించారు.

నగరానికి ఇంగ్లాండు పార్లమెంటేయుల రాక

హైద్రాబాద్, నవం 27

ఇంగ్లాండుకు చెందిన ఆకలి నిర్మూలనోద్యమం సంఘం శాలూకు ఇద్దరు అధికారులతో కూడిన యీ దిగువ వివరించినఇంగ్లాండు పార్లమెంటేయులబృందం నవంబరు 29వ తేదీన విస్కౌంట్ విమానంలో న్యూఢిల్లీనుండి హైద్రాబాదు వస్తున్నారు. కుమారి మైలా డంకన్-డెయిలీ మిర్రర్- శ్రీ టీవెల్లయిన్ చాంటర్ డెయిలీ టెలిగ్రాఫ్, శ్రీ ఐయాన్ పర్వాడ్డు డెయిలీ మైర్ ఉప సంపాదకుడు, శ్రీ ఆర్థర్ హోట్ గ్రాఫ్టు గార్డియన్, శ్రీ డేవిడ్ రాక్‌సన్ న్యూస్ ఆఫ్ దివరల్డు, శ్రీ మైకెల్ మెయిన్ నిహాన్ సండేటయిమ్స్, శ్రీ రాయ్ పెర్కిన్ అబ్జర్వర్, శ్రీ జాన్ క్లాస్కు స్కాట్స్‌మన్, శ్రీ పీటర్ కేసీ వెస్టర్న్ మెయిల్, కుమారి యాన్‌నోల్స్ బి.బి.సి. స్త్రీల కార్యక్రమం, శ్రీ జాన్‌అల్స్ డెయిలీ హెరాల్డు, శ్రీ బార్నెట్ సైడ్‌మన్ ఫోటో గ్రాఫర్.

వీరు పాల పథకానికి సంబంధించిన ప్రాంతాలలోని గ్రామాలను సందర్శించి అక్కడ పాలపథకం కిందబరిగిన అభివృద్ధి, ప్రణాళికలను పరిశీలిస్తారు. 30వ తేదీ ఉదయం విజయవాడ వెళ్ళి, ఆ రోజు మధ్యాహ్నమే అక్కడ నుండి భువనేశ్వరుకు బయలు దేరుతారు.

ప్యారిస్‌లో భారతీయ వాద్య పరికరాల బహూకరణ

న్యూఢిల్లీ, నవం 27

ఫ్రాన్స్‌లో భారత దేశపు రాయబారి శ్రీ అలియవార్ జంగ్, ఈ నెల 23 వ తేదీన భారత ప్రభుత్వం తరపున రూ॥ 8000 విలువ చేసే భారతీయ వాద్య పరికరాలను, ప్యారిస్ నగరంలోని ప్రాచ్య సంగీత బోధనా కేంద్రానికి బహూకరించారు. ఈ కేంద్రము ప్యారిస్ విశ్వవిద్యాలయంలో సంగీత శాస్త్ర బోధనా సంస్థ అధ్వర్యం క్రింద ఉన్నది. ఇందులో భారతీయ సంగీత బోధనను (గాత్ర, వాద్య సంగీతాలు రెంటినీ) మూడు సంవత్సరాల క్రిందట ఆరంభించారు. ఈ కేంద్రానికి చెందిన ప్రొఫెసర్లూ, విద్యార్థులూ, భారతదేశ స్నేహితులూ, పలువురు ఈ బహూకరణోత్సవానికి హాజరయ్యారు. ఆనాటి కార్యక్రమములో భారతీయ, ఇరేనియన్, వియత్‌నామీస్ సంగీతకచేరీలు గూడా వున్నాయి.

ఆర్మూరులో సంతాప సూచకంగా మార్కెట్ బంద్

ఆర్మూరు, నవంబరు 27

ఆర్మూరు టవున్ కాంగ్రెసు సమావేశమై జాన్ కెనెడీ, 5గురు ఉన్నత విమాన అధికారులు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ అకాల మృతులవల్ల గాఢసంతాపము వెళ్ళబుచ్చుచు వారి ఆత్మలకు శాంతి కల్గుగాక అని ప్రార్థనలు జరిపినారు. ఆర్మూరులోని బట్టల దుకాణములు, కిరాణా దుకాణములు మరియు ఇతర కొట్లు రేడియోద్వారా ప్రకటన విన్న తరువాత సంతాప సూచకంగా మూసివేయబడినాయి.

వేల్కాలు-జోగిపేట సహకార మార్కెటింగు సొసైటీ ఎన్నికలు

అధ్యక్ష స్థానానికి శ్రీ యస్. వి. పురుషోత్తమాచార్యుల ఎన్నిక

[గోలకొండ పత్రిక విలేఖరి]

జోగిపేట, నవంబరు 26

జోగిపేట సమీపములోనున్న వేల్కాలు గ్రామములో యీ నెల 26 వ తేదీన వేల్కాలు జోగిపేట మార్కెటింగు సొసైటీ సర్వసభ్య సమావేశము జోగిపేట పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ సులుగంటి చంద్రయ్య అధ్యక్షతన జరిగినది.

ఈ సమావేశమునకు సుమారు 4 వందల మంది సభ్యులు హాజరైరి. ఈ సమావేశము కోఆపరేటివ్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ శ్రీ మాణిక్యరావు సమక్షమున జరిగినది.

ఈ సభలో పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ కె. లింగారెడ్డి మార్కెటింగ్ సంఘ అధ్యక్షులు శ్రీ పురుషోత్తమాచార్యులు,సులుగంటిచంద్రయ్య ఆర్య ప్రసంగిస్తూ-సహకార సంఘముల ప్రముఖ్యత గురించి తెలుపుతూ సభ్యులు చేయవలసిన కర్తవ్యమును వివరించినారు. అందరు సహకార సంఘములోచేరి సంఘములనుండి కలుగు లాభమును సద్వినియోగము చేసుకోవాలనీ సాంఘికంగా సంఘం అభివృద్ధికి తోడ్పడాలని ఉద్బోధించినారు.

ఇట్టి సమావేశమునకు అని వార్య కారణములవలన మెదకు జిల్లా కాంగ్రెసు మరియు జోగిపేట సమితి అధ్యక్షులు శ్రీ లక్ష్మారెడ్డి హాజరు కాలేదు.

ఈ క్రిందివారు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనిరి.

అధ్యక్షులు శ్రీ యస్. వి. పురుషోత్తమాచార్యులు వేల్కాలు, ఉపాధ్యక్షులు శ్రీ మాణిక్యరెడ్డి డైరెక్టర్లుగా, శ్రీయుతులు ముత్తంగి లక్ష్మారెడ్డిగారు జోగిపేట, శ్రీ జగన్నాథరెడ్డి పలువంచ, శ్రీ హనుమంతరెడ్డి ముసలపురం, శ్రీ వీరారెడ్డి కనుసానిపల్లి, శ్రీ మాణిక్యరెడ్డి, పి. బస్సప్ప దుధాల, కె. అనంతాచారి కిచనపల్లి, చల్లబీరు బస్సప్ప ఈ సభకు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీ కె. సంఘమేశ్వర్ రెడ్డి కూడ హాజరైనారు.

ధన్యవాదముల అనంతరం సభ ముగించిరి.

జోగిపేటలో కెనెడీ మృతికి సంతాపం

జోగిపేట పట్టణములో యీ నెల 25వ తేదీన అమెరికా అధ్యక్షుడు ప్రపంచశాంతి దూత అకాల మృతిపట్ల సంతాప సూచకంగా పట్టణ ఉన్నత పాఠశాలలో సంతాప సభ జంగి కెనెడీ మరణం అమెరికాకేగాక యావత్ ప్రపంచానికే నష్టమని ఇండియా ఒక మిత్రున్ని కోల్పోయిందని వీరు రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగా చేసిన సేవ ఎన్నడూ మరువరానిదని పేర్కొంటూ కెనెడీ చరిత్ర తెలుపుతూ ప్రధానోపాధ్యాయులు శ్రీ బుచ్చారావు ఉపన్యసించారు. మరియు కాంగ్రెసుకార్యాలయంపై, ముసల్పు, బ్లాకు, తహసీలు మొదలగు కార్యాలయములపై జాతీయ పతాకములను దించిరి. కార్యాలయములు మూసిరి. యిట్టి సంతాపములు పాపన్నపేట అల్లాదుర్గం, టేక్కాలు, ముసలపురం, పెద్దాపురం గ్రామాలలో జరిపిరి.

మహిళా మండలి భవన నిర్మాణం

కస్తూరిబా మహిళా మండలి భవన నిర్మాణ శంకుస్థాపన మహోత్సవము ఈమధ్య శ్రీమతి యస్. సంగమ్మ అధ్యక్షురాలు మహిళా మండలి కరకమలములచే మంత్ర వాద్య సమ్మేళనముతో జరుపబడెను. బ్లాకు సిల్వ ది శ్రీ యస్. లక్ష్మారెడ్డి (పంచాయతి సమితి అధ్యక్షులు), శ్రీ యస్. దండ్యార్య (ఉపాధ్యక్షులు), శ్రీ కె. లింగారెడ్డి (పురపాలక సంఘాధ్యక్షులు) తదితర పురప్రముఖులు యీ ఉత్సవములోపాల్గొనిరి. తదుపరి అతిథులందరికి తేనేటి విందు చేయబడినది.

నిజామాబాద్ గోశాలలో కోటిలింగార్చన

(గోలకొండపత్రిక విలేఖరి)

నిజామాబాద్, నవం 27

నిజామాబాదులోని గోశాలలో నాల్గు మాసముల నుంచి కోటి లింగార్చన జరుపబడుతున్నది. ఇంకా దాదాపు రెండుమాసములు జరుగగలదని తెలిసినది. 108 గుండముల ఎజ్ఞములు, గీతఉపదేశము, భజనలు జరుగుచున్నాయి. ఇట్టి మహాకార్యం మహా పండితులు శ్రీ నిర్మల్ అంబయ్య సిద్ధాంతి ఆధ్వర్యములో జరుపబడుచున్నది.

ఆస్ట్రియాలో భారత రాయబారి

న్యూఢిల్లీ, నవం 27

వైదేశీయాలో ప్రస్తుతం భారత హైకమీషనరుగా ఉన్న పరమేశ్వర్ నారాయణ హక్సర్ ఆస్ట్రియా లో భారత రాయబారిగా నియమింపబడినారు. వచ్చే సంవత్సర ప్రారంభ లో వీరు ఆ పదవిని స్వీకరిస్తారు.

స్వర్ణకారుల పునరావాసానికై ఉదారంగా సహాయం

న్యూఢిల్లీ, నవంబరు 27

బంగారు కంట్రోలు ఉత్తర్వుల్లో నిరుద్యోగులైన స్వర్ణకారుల పునరావాసానికి రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం ఇచ్చే సహాయపు నిబంధనలు మరికొంత ఉదారము చేయబడినవి.

స్వయముగా వృత్తి చేసుకునే స్వర్ణకారులకు సర్టిఫికెట్లు ఇచ్చే నిబంధనలు సడలింపబడినవి.

ప్రకటన

ఇందు మూలముగా తెలియజేయు పరిచేమనగా నేను లవంగు బలేశ్వర్ వ॥ లచ్చయ్య, వ వెంకటరామయ్య, మేడిచల్ గారి వద్దనుండి ఒక ఇల్లు నెం. 24/4 పేరుకు మరియు రోడ్‌కు ఉన్న స్థలము ఈ మొత్తం కొనుటకు బయానా ఇవ్వనైనది. దీని పై వ యెవ్వరికైనా ఆక్షేపణ ఉన్న చో ఈ ప్రకటన తేదీ మొదలుకొని వారం దినములలోగా ఈ క్రింది అడ్రసుకు తెలియజేయవలయును. గడువు దాటిన తదుపరి ఏలాంటి హక్కులు చెల్లనేరవు.

ఇట్లు
కె. నరసయ్య
గ్రామం: మేడిచల్.
తేది. 27-11-68.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సాంకేతిక విద్యాశాఖ
(1) ప్రభుత్వ సంగీత, మహావిద్యాలయం, హైద్రాబాద్.
(2) ప్రభుత్వ సంగీత, నృత్య, పాఠశాల, సికింద్రాబాద్.

ప్రకటన

యోగ్యులైన అభ్యర్థులనుండి దిగువ సుదాహరించిన సంస్థలలో దేనిలోనైన దిగువ కోర్సులలో ఏ దానిలోనైన ప్రవేశమునకు నిర్ణీత ఫారంలో దరఖాస్తులు 18-12-1968 సా॥ 5-00 గం. లోపు సంబంధించిన ఇన్‌స్టిట్యూషన్ అధికారికి అందజేయవలెను. నిర్ణీత దరఖాస్తు ఫారములను ఆయా సంస్థలనుండి ఆఫీసు పనిరోజులలో ఉదయం 7-30 నుండి 9-30 వరకు మరియు సా॥ 5-30 నుండి 7-30 వరకు పొందవచ్చును.

సంస్థలు	సర్టిఫికెట్ కోర్సులు (కనీ సం. కాలం)	డిప్లొమా కోర్సులు (విశారద [illegible] లు) (తయా[illegible])
1. ప్రభుత్వ సంగీత మహా విద్యాలయం, కింగ్‌కోఠి వెనుక: ఎడెన్‌గార్డెన్ ఎదుట రామ్‌కోట్, హైదరాబాద్.	1. కర్నాటక్ గాత్రం 2. ,, వీణ 3. ,, వయొలిన్ 4. హిందూస్తానీగాత్రం 5. ,, సితార్ 6. కథక్ నృత్యం 7. భరతనాట్యం 8. మృదంగం 9. హిందుస్తానీ వయొలిన్ 10. తబల	1. కర్నాటక్ [illegible] 2. ,, [illegible] 3. ,, [illegible] 4. హిందూస్తానీ [illegible] 5. ,, [illegible] 6. భరత నాట్యం 7. కర్నాటక్ నృత్యం 8. మృదంగం 9. హిందుస్తానీ వయొలిన్ 10 తబల
2. సంగీత, నృత్య ప్రాంచి పాఠశాల జూనియర్ టెక్నికల్ స్కూలు మరియు సెంట్రల్ వర్క్‌షాప్, మారేడ్‌పల్లి సికింద్రాబాద్ లో వున్నది.	1. కర్నాటక్ గాత్రం 2. ,, వీణ 3 ,, వయొలిన్ 4. భరత నాట్యం 5. హిందుస్తానీ గాత్రం (తగిన తర్ఫీదు పోత్సాహం వుండే యెడల హిందుస్తానీ గాత్రం కోర్సు ప్రారంభించబడును)	— —

ఈ సంస్థలలో ప్రవేశం పొందదలచే అభ్యర్థులు దిగువ విద్యా యోగ్యతల తృప్తి పరుచవలెను.

విద్యా యోగ్యతలు	సర్టిఫికెట్ కోర్సు	డిప్లొమా కోర్సు
వయస్సు:-	1-1-1964 సం॥కు 12 సం. నిండి యుండవలెను.	1-1-1964 సం. కు 15సం. నిండి యుండవలెను.
విద్యా యోగ్యతలు:	ప్రత్యేక విద్యాయోగ్యతలు కోరబడవు అయితే అభ్యర్థులు ప్రాంతీయ భాషలలో పదవయిన ఒకటి చదువను వ్రాయను నేర్చియుండవలెను. కర్నాటక్, హిందుస్తానీ సంగీత కోర్సులలో బోధన కొరకు తెలుగు, హిందుస్తానీ వచ్చియుండవలెను.	టెక్నికల్ ఎడ్యుకేషన్ స్టేట్ బోర్డు మరియు శిక్షణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైద్రాబాద్‌చే నిర్వహించబడే సంగీత భూషణ పరీక్షలో సర్టిఫికెట్ పొందియుండవలెను.

పై సంస్థలలో పేర్కొనబడిన అన్ని కోర్సులలో బాలబాలికలందరికి ప్రవేశం గలదు అభ్యర్థులు ఒక సారి ఒకే సబ్జెక్టులో ప్రవేశం పొందవలెను.
సర్టిఫికెట్ మరియు డిప్లొమా కోర్సుల రెంటికి బోధనా భాషలు: కర్నాటక్ సంగీతానికి తెలుగు: హిందుస్తానీ సంగీతానికి హిందీ.

పై సంస్థలు దిగువ వేళల పాటించును

	సర్టిఫికెట్ కోర్సు	డిప్లొమా కోర్సు
ప్రభుత్వ సంగీత మహా విద్యాలయ; హైద్రాబాద్	ఉ॥ 7-00 నుండి 9-30 సా॥ 4-30 నుండి 6 గం.	సా॥ 6 నుండి 8 గం.
ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల సికింద్రాబాద్.	ఉ॥ 7-00 నుండి 9 గం. సా॥ 5 నుండి 7-30 గం.	— —

ఏవయిన ఇతర వివరములకు సంబంధించిన సంస్థల అధికార్లనుండి పొందవచ్చును.

డైరెక్టర్
సాంకేతిక విద్యాశాఖ, హైద్రాబాద్.

EditedPrinted andPublishedby N. NarothamReddy
M A. forthe GolkondaPublicationsLtd atGolkonda
PrintingPress, Hyderabad AP.